RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 11 | సంచిక : 187 | ఆదిలాబాద్ | శుక్రవారం, మే 03, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

### ఉచిత బాక్సింగ్ వేసవి శిబిరం

సిర్పూర్, మే 2(ఎ.ఎం.ఎన్): కొమురంభీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సర్సిల్క్ ఏరియాలో వేసవి బాక్సింగ్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ముత్తు బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు శిక్షకుడు శేఖర్ తెలిపారు. ఆసక్తిగల యువతి, యువకులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ శివనాయర్, కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ లో రికార్డు జవాన్లకు ఘన స్వాగతం

ఆసిఫాబాద్, మే 2(ఎ.ఎం.ఎన్): కాగజ్‌నగర్ మండలం విలేజ్ నెంబర్ 5, 12 కు చెందిన ఇద్దరు జవాన్లు హవాల్దార్ గోకుల్ మిస్త్రీ, హవాల్దార్ ధనుంజయ్ సర్కార్ బాంగుకూరు ఏఎస్ సీలో విధులు నిర్వహిస్తూ ఏప్రిల్ 30 న రిటైర్ అవ్వడం జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం సికింద్రాబాద్ పాట్నా ఎక్స్ ప్రెస్ లో కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్కు వారిద్దరూ విచ్చేసిన సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. వారిని పూలమాలలతో సత్కరించి వారి గ్రామం వరకు ఊరేగింపుగా వెళ్లారు.



## రానున్న మూడు రోజుల్లో వర్షాలు

హైదరాబాద్ మే 2: తెలుగు రాష్ట్రాల్లో వేడిగాలులు వీస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుండి దక్షిణ తమిళనాడు వరకు తెలంగాణ, రాయలసీమ మీదుగా సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. రాబోయే మూడు రోజులలో అనుకూల వాతావరణ పరిస్థితులను తీసుకురావచ్చని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. తాజా వాతావరణ సూచన ప్రకారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.గురు, శుక్ర, శనివారాల్లో ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రదేశ్, యానాంలో కొన్ని ప్రాంతాలలో ఉరుములు గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీయవచ్చని సమాచారం. పొడి వాతావరణం అంచనా, గురు, శుక్రవారాల్లో దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్‌లోని ఏకాంత ప్రదేశాలలో వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంది, ఆ తర్వాత శనివారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది, ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది.

## నేడు తెలంగాణ కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల ప్రత్యేక మ్యానిఫెస్టో

హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణకు ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేయనుంది. శుక్రవారం ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ఈ మ్యానిఫెస్టోను ఆవిష్కరించనున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. రాష్ట్రానికి ఏం చేస్తామనే అంశాలను ఈ మ్యానిఫెస్టోలో ప్రకటించనున్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక కారిడార్లు, ఇంటర్నేషనల్ స్కూళ్లు తదితర అంశాలకు ఇందులో చోటు కల్పించనున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో 'న్యాయ్ పత్ర' పేరుతో లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేయడం గమనార్హం. సీఎం రేవంత్‌రెడ్డి కొత్తగా రాష్ట్రానికి సంబంధించి లోక్ సభ ఎన్నికల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో విడుదల చేస్తుండటంతో అందులో ఏయే అంశాలుంటాయన్నదానిపై ఆసక్తి నెలకొంది.

## వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

### ఈనెల 27న పోలింగ్




వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదలైంది. గురువారం నుంచి నామినేషన్ల దాఖలు ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 10న నామినేషన్ల పరిశీలన, 13వరకు నామినేషన్ల ఉపసంహరణ, ఈ నెల 27న పోలింగ్ నిర్వహిస్తారు. జూన్ 5న ఓట్లు లెక్కించనున్నారు. ఈ ఉపఎన్నికకు నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా ఈసీ నియమించింది. అభ్యర్థులు నల్లగొండ కలెక్టరేట్‌లో నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.

దీంతో పల్లా తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఈనేపథ్యంలో ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉపఎన్నిక అనివార్యమయింది. కాగా, ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు.

## ఢిల్లీ హైకోర్టులో సిసోడియా బెయిల్ పిటిషన్లు

న్యూఢిల్లీ: ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) నమోదు చేసిన అవినీతి, మనీ లాండరింగ్ కేసులలో అరెస్టయి తీహార్ జైలులో జుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఢిలీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా గురువారం బెయిల్ కోరుతూ ఢిలీ హైకోర్టును ఆశ్రయించారు. సిసోడియా తరపు న్యాయవాది గురువారం తాత్కాలిక చీఫ్ జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్‌మీట్ పిఎస్ అరోరాలతో కూడిన ధర్మాసనం ఎదుట ఈ పిటిషన్‌ను ప్రస్తావించగా దీనిపై శుక్రవారం విచారణ చేపడతామని ధర్మాసనం అంగీకరించింది.

ఈ కేసుకు సంబంధించిన ఫైళ్లను పరిశీలిస్తామని, దీనిపై శుక్వారం విచారణ చేపడతామని ధర్మాసనం తెలిపింది. పిటిషనర్ ఒక ఎమ్మెల్యే అని తెలిపిన న్యాయవాదులు రజత్ భరద్వాజ్, మొహమ్మద్ ఇర్షాద్ రెండు పిటిషన్లపై అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. రెండు కేసులకు సంబంధించి సిసోడియా దాఖలు చేసిన పిటిషన్లను దిగువ కోర్టు ఏప్రిల్ 30న కొట్టివేయగా ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ సిసోడియా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

# కాంగ్రెస్ ఇక్కడ చస్తోందని పాకిస్తాన్ అక్కడ ఏడుస్తోంది

- కాంగ్రెస్ కోసం పాకిస్తానీ నాయకులు ప్రార్థనలు చేస్తున్నారు
- భారత్‌లో బలహీన ప్రభుత్వం ఉండాలని శత్రువులు కోరుకుంటున్నారు
- విరుచుకుపడ్డ ప్రదాని మోడీ



గుజరాత్ మే 2 : కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్ భక్తురాలిగా అభివర్ణించిన ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ తదుపరి ప్రధానమంత్రిగా యువరాజు(రాహుల్ గాంధీ)ను కూర్చోపెట్టాలని దాయాది దేశం తహతహలాడుతోందని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్‌లోని గత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన చౌదరి ఫావద్ హుస్సేన్ తన సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాహుల్ గాంధీని ప్రశంసిస్తూ పోస్టు పెట్టిన నేపథ్యంలో ప్రధాని మోడీ గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఇక్కడ చస్తోందని పాకిస్తాన్ అక్కడ ఏడుస్తోంది. కాంగ్రెస్ కోసం పాకిస్తానీ నాయకులు ప్రార్థనలు చేస్తున్నారు. తదుపరి ప్రధాన మంత్రిగా యువరాజును చూడాలని పాకిస్తాన్ తహతహలాడుతోంది. కాంగ్రెస్ పార్టీ పాకిస్తాన్ భక్తురాలని మనందరికీ ఇప్పటికే తెలుసు. కాంగ్రెస్, పాకిస్తాన్ మధ్య ఉన్న భాగస్వామ్యం ఇప్పుడు బట్టబయలైంది. భారత్‌లో బలమైన ప్రభుత్వం కాక బలహీన ప్రభుత్వం ఉండాలని శత్రువులు కోరుకుంటున్నారు అంటూ మోడీ విరుచుకుపడ్డారు. మధ్య గుజరాత్‌లోని ఆనంద్ పట్టణంలో మోడీ ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ ఓటు జిహాద్ పేరిట కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ బంధువు మరియా ఆలం ఇచ్చిన పిలుపుపై మండిపడ్డారు. ఇప్పుడు ఇండియా కూటమి ఓట్ జిహాద్ అని పిలుపునిస్తోందని, ఇప్పటి వరకు లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ అని మాత్రమే విన్నామని మోడీ అన్నారు. మద్రాసాలో చదువుకున్న ఒక విద్యావంతులైన ముస్లిం కుటుంబానికి చెందిన వ్యక్తి నుంచి ఈ ఓట్ జిహాద్ పిలుపు వచ్చిందని, జిహాద్ అంటే అర్థమేమిటో మీ అందరికీ తెలుసునని, ఇది ప్రజాస్వామ్యానికే అవమానమని ఆయన అన్నారు. దీన్ని ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు ఖండించలేదని ఆయన చెప్పారు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఇతర వెనుకబడిన కులాలకు చెందిన రిజర్వేషన్లను ముస్లింలకు అప్పగించడానికి దేశ రాజ్యాంగాన్ని మార్చివేయాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆయన ఆరోపించారు.

# పోలింగ్ సమయం పొడిగింపు

- 13న ఉదయం 7నుంచి
- సాయంత్రం 6 గంటల వరకూ
- ఓటింగ్ మండుటెండల
- కారణంగా ఇసి నిర్ణయం
- తెలంగాణలో 525 మంది అభ్యర్థులు
- 3,32,32,380మంది ఓటర్లు
- లక్షా 5 వేల ఇవిఎంల ఏర్పాటు
- 6వ తేదీ నాటికి సర్వం సిద్ధం
- రాష్ట్ర సిఇఓ వికాస్ రాజ్ వెల్లడి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమ యం సాయంత్రం 6 గంటల వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ చెప్పారు. రాజకీయ పార్టీలు పోలింగ్ ముగిసే సమయం సాయంత్రం 5 గంటల నుంచి ఆరు గంటల వరకు పెంచాలని చేసిన విజ్ఞప్తిని కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిందని, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు ముగుస్తుందని స్పష్టం చేశారు. ఎండల తీవ్రత, వడగాల్పులు, రాజకీయ పార్టీల వినతి మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు.పోలింగ్ సమయం పెంచడం వల్ల ఓటింగ్ శాతం కూడా పెరుగుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని, మే 6 నాటికి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తవుతాయని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ, పరిశీలన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిధి లో 525 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారని అన్నారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్నికల అవసరాలకు గాను 1.05 లక్షల ఈవిఎంలు అవసరం కాగా అదనం గా మరో 35 వేల ఈవిఎంలు కూడా సిద్ధం చేస్తున్నామని వివరించారు.

ఈ నెల 3 నుంచి ఈవిఎంలను ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించే ప్ర క్రియ ప్రారంభమై ఆరవ తేదీ నాటికి ముగుస్తుందని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల్లో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి అత్యధికంగా 45 మంది పోటీలో నిలువగా, అత్యల్పంగా ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో 12 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. పోటీలో ఉన్న మొత్తం అభ్యర్థుల్లో 285 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండగా, మిగిలిన వారంతా జాతీయ, ప్రాంతీయ పార్టీల తరపున పోటీలో ఉన్నారు. అలాగే సర్వీస్ ఓటర్లు 15,970 మంది ఉన్నారని వారి కోసం ప్రత్యేకం ఓటింగ్ యంత్రాలను పంపిస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ పేపర్లు ముద్రణ జరుగుతోందని, వాటిని త్వరలోనే సంబంధిత యూనిట్లకు పంపిస్తామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు తాజాగా సిద్ధం చేసిన ఓటర్ల జాబితా ప్రకారం 17 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో 3,32,380 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చెప్పారు. వీరిలో తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకునే వారు 9.20 లక్షల మంది ఉన్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, దీనిలో హైదరాబాద్‌లో 3986 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. అభ్యర్థుల సంఖ్య దృష్టా ఏడు లోక్‌సభ స్థానాల్లో మూడు ఈవిఎంలు, 9 స్థానాల్లో 2 ఈవిఎంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటి వద్ద నుంచి ఓటింగ్ చేసే వారి కోసం 24,974 మంది దరఖాస్తు చేసుకోగా వారి కోసం తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. 2.45 లక్షల మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికలు ప్ర శాంత వాతావరణంలో నిర్వహించేందుకు 155 కేంద్ర పారా మిలటరీ బలగాలకు తోడు ఇతర రాష్ట్రాల నుంచి 20 వేల మంది పోలీసు బలగాలను, రాష్ట్రానికి చెందిన 60 వేల మందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు కరెంట్ షాక్



అమరావతి, మే 2 : ఎన్నికల సమయంలో ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు కరెంట్ షాక్ ఇచ్చింది. ప్రభుత్వం కల్పించిన అకామిడేషన్‌లో కరెంటు బిల్లులు ఎక్కువ రావడంతో.. అపార్టమెంట్లలో ఉన్న వారి వద్ద నుంచే వసూలు చేయాలంటూ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఏపీ సెక్రటేరియట్, అసెంబ్లీ, విభాగాధిపతి కార్యాలయాల్లో పనిచేస్తున్న వారికి షేరింగ్‌పై ప్రభుత్వం అకామిడేషన్ ఇస్తున్న విషయం తెలిసిందే. వీరు ఉంటున్న ఫ్లాట్‌ల విద్యుత్ బిల్లులు పరిమితికి మించి వస్తుండడంతో బిల్లులు చెల్లించాలని జీఏడీ అకామిడేషన్ విభాగాన్ని విద్యుత్ శాఖ కోరింది. ఈ క్రమంలో పరిమితికి మించి 2లక్షల 79వేల 23 రూపాయలు విద్యుత్ వాడిన ఉద్యగులకు జీఏడీ అకామిడేషన్ విభాగం షాక్ ఇచ్చింది. ఇచ్చిన పరిమితికి మించి విద్యుత్ వినియోగించుకున్న ఉద్యోగులకు ప్రభుత్వం బిల్లు చెల్లించదని స్పష్టం చేసింది. పరిమితికి మించి వచ్చిన విద్యుత్ బిల్లులను ఆయా ఫ్లాట్‌లలో ఉన్న ఉద్యోగుల నుంచే వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. లేని పక్షంలో వారి విద్యత్ కనెక్షన్ తొలగించే ప్రమాదం ఉందని పేర్కొంటూ సర్వీస్ అసోషియేషన్‌లకు ప్రభుత్వం తరపు నుంచి లేఖ రావడం ఉద్యోగులకు షాక్ గురయ్యేలా చేసింది.



## కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు ఈ నెల 6కి కోర్టు వాయిదా

న్యూ ఢిల్లీ మే 2 : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత బెయిల్ పిటిషన్‌పై గురువారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు ఈ నెల 6కి కోర్టు వాయిదా వేసింది. ఇడి, సిబిఐ రెండు కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్లపై తీర్పును ఈ నెల 6న వెలువరిస్తానని జడ్జి కావేరి బవేజా తెలిపారు. మే 7తో కవిత జ్యూడిషియల్ కస్టడీ ముగియనుంది.

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కవితను ఇడి అధికారులు గత నెల 15న అరెస్ట్ చేసిన సంగతి విదితమే. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న ఆమె, తనకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా రౌస్ అవెన్యూ కోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు.

## డిసిడబ్ల్యూలో నియమించిన 223 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగింపు

### ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆమోదం





న్యూఢిల్లీ మే 2 : నిబంధనలు పాటించకుండా ఢిల్లీ మహిళా కమిషన్(డిసిడబ్ల్యూ)లో నియమించిన 223 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలన్న ప్రతిపాదనకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆమోదం తెలియచేసినట్లు అధికారులు గురువారంతెలిపారు. నిబంధనలను పాటించకుండా కాంట్రాక్టు పద్ధతిలో నియమించిన 223 మంది ఉద్యోగులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిసిడబ్లుని ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన మహిళా, శిశు అభివృద్ధి శాఖ ఆదేశించినట్లు అధికారులు తెలిపారు. కాగా..ఈ ఉత్తర్వులపై డిసిడబ్లు మాజీ చైర్‌పర్సన్, ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలివాల్ మండిపడ్డారు. డిసిడబ్లు కాంట్రాక్టు ఉత్యోగులను తొలగిస్తూ ఎల్ సక్సేనా తుగ్లక్ ఉత్తర్వులు జారీచేశారని ఆమె సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శించారు. మహిళా కమిషన్‌లో మొత్తం 90 మంది సిబ్బంది ఉన్నారని, వీరిలో 8 మందికి మాత్రమే ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, మిగిలిన వారంతా ఒక్కొక్కరు 3 నెలల కాంట్రాక్టుపై పనిచేస్తున్నారని ఆమె తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగులందరినీ తొలగిస్తే మహిళా కమిషన్‌కు తాళం పెట్టాల్సిందేనని ఆమె చెప్పారు. తమ రక్తం, స్వేదంతో ఈ సంస్థను తయారు చేశామని, సిబ్బందిని, రక్షణను కల్పించాల్సింది పోయి దాన్ని సమూలంగా ఎందుకు నాశనం చేస్తున్నారని స్వాతి ప్రశ్నించారు. తాను జీవించి ఉన్నంత వరకు మిళా కమిషన్ మూతపడకుండా కాపాడుతానని ఆమె స్పషం చేశారు.

తనను జైలులో పెట్టండి కాని మహిళలను మాత్రం అణచివేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రజ్వల్ రేవణ్ణపై లుకవుట్ నోటీసు జారీ



కలబురగి(కర్నాటక): మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హసన్‌కు చెందిన జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లుకవుట్ నోటీసు జారీచేసినట్లు కర్నాటక హెూం మంత్రి జి పరమేశ్వర గురువారం తెలిపారు. తాను విదేశాలలో ఉన్నందున సిట్ ఎదుట హాజరు కావడానికి మరో వారం రోజుల గడువు కావాలని ప్రజ్వల్ కోరడంపై స్పందిస్తూ 24 గంటలకు మించి సమయం ఇచ్చే నిబంధన ఏదీ లేదని విలేకరులతో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు.ప్రజ్వల్ విదేశాలకు వెళ్లిపోయినట్లు తెలిసిన వెంటనే లుకవుట్ నోటీసు జారీచేయడం జరిగిందని ఆయన చెప్పారు.

లుకవుట్ నోటీసు గురించి పోర్టులు, విమానాశ్రయాలకు తెలియచేసినట్లు ఆయన చెప్పారు. మరో బాధితురాలు కూడా ముందుకు వచ్చి ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేసినట్లు హెూం మంత్రి వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారని, ఈలోగా మరో బాధితురాలు కూడా ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఆమె గురించి వివరాలు వెల్లడించలేనని ఆయన చెప్పారు.

# సంపాదకీయం

## కొవిషీల్డ్ దుష్ప్రభావాలు

కోవిడ్ తర్వాత, వ్యక్తులు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి చనిపోయారని మనమందరం వినే ఉంటాం. ఈ తీవ్రమైన సమస్యను ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. కానీ తాను రూపొందించిన కోవిడ్ వ్యాక్సిన్ రక్తం గడ్డకట్టడానికి కారణమవుతోందని బ్రిటిష్ ఫార్మా దిగ్గజం ఆస్ట్రాజెనెకా తాజాగా బ్రిటిష్ న్యాయస్థానం ముందు అంగీకరించింది. ఈ వార్త వెలుగులోకి రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఈ టీకా తీసుకున్న వారిలో భయం మొదలైంది. కొవిషీల్డ్ వ్యాక్సిన్ మరణాలకు కారణమైందన్న ఆరోపణలపై క్లాస్ యాక్షన్ దావాను ఆస్ట్రాజెనెకా ఎదుర్కొంటోంది. ఈ టీకాను తీసుకున్న రోగులలో రక్తం గడ్డకట్టడానికి సంబంధించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. సంచలనం కలిగించిన ఈ ప్రకటన కోవిడ్ వ్యాక్సిన్ నాణ్యతపై గత నాలుగేళ్లుగా శాస్త్ర ప్రపంచం సంధిస్తున్న ప్రశ్నలను మరోసారి వెలుగులోకి తీసుకొచ్చింది. కానీ వాక్సిన్ కంపెనీ మాత్రం కోవిడ్ వ్యాక్సిన్ దుష్ప్రభావాలు అరుదుగా మాత్రమే సంభవిస్తాయని పేర్కొంది. యూనివర్శిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్, బ్రిటిష్-స్వీడిష్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఆస్ట్రాజెనెకా సహకారంతో కొవిషీల్డ్ వ్యాక్సిన్‌ని అభివృద్ధి చేశారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని పరిశోధకులు చాలా సంవత్సరాలుగా అడెనోవైరస్ వెక్టర్‌లను ఉపయోగించి వ్యాక్సిన్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. కోవిడ్ -19 మహమ్మారి విజృంభించినప్పుడు, వారు కరోనా వైరస్‌కి వ్యతిరేకంగా వ్యాక్సిన్‌ను రూపొందించారు. ఆ కోవిడ్-19 టీకానే తీవ్రమైన మరణాలకు కారణమైందని ప్రస్తుతం తేలింది. కోవిడ్ మహమ్మారి నియంత్రణ కోసం 2021లో తొలిసారిగా రూపొందించిన ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్, భారతదేశంలో కొవిషీల్డ్ అనే పేరుతో బహుళ గుర్తింపు పొందింది. కానీ ఈ వ్యాక్సిన్‌పై చాలా సంవత్సరాలుగా పరిశీలన జరుగుతోంది. వాస్తవానికి, అనేక దేశాలు 2021లోనే దీనిని నిషేధించాయి. కారణం ఈ వ్యాక్సిన్ కలిగించే దుష్ప్రభావాలు ప్రాణాంతకంగా మారగలవని ప్రచారం జరగడమే. 2020ల మొదట్లో ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 మహమ్మారి విజృంభించినప్పుడు రోజువారీగా ప్రపంచంలో వేలాది మరణాలు సంభవిస్తూ భయోత్పాతం కలిగిస్తున్న కొన్ని నెలల వ్యవధిలోనే కోవిడ్-19 వ్యతిరేక వ్యాక్సిన్ కనుగొన్నారు. ప్రపంచమంతటా దీన్ని ప్రజలకు అందించారు. కానీ ఇంత హడావుడిగా, నమ్మశక్యం కానంత వేగంగా రూపొందించిన కోవిడ్ వ్యాక్సిన్ పంపిణీపై పలువురు శాస్త్రజ్ఞులు అప్పట్లోనే సందేహాలు వెలిబుచ్చారు. బిలియన్ల కొద్దీ ప్రజలు తీసుకున్న ఈ వ్యాక్సిన్ కీలకమైన భద్రతా మార్గదర్శకాలను విస్మరించిందన్న విమర్శలు వచ్చాయి. కొవిషీల్డ్ చాలా అరుదైన సందర్భాల్లో, టీటీఎస్ ఎఫెక్ట్‌కి కారణమవుతుందని ఆస్ట్రాజెనెకా డ్రగ్ తయారీ సంస్థ ఆస్ట్రాజెనెకా పేర్కొంది. టీటీఎస్ (థ్రోంబోసిస్ విత్ థ్రోంబోసైటోపెనియా సిండ్రోమ్) అనేది రక్తం గడ్డకట్టడానికి, మానవులలో తక్కువ రక్త ప్లేట్‌లెట్ కౌంట్‌కు కారణమవుతుంది. 2022లో లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జరిపిన ఒక అధ్యయనంలో ఆస్ట్రాజెనెకా మొదటి డోస్‌ను స్వీకరించే ప్రతి పది లక్షలమందికి 8.1 టీటీఎస్ కేసులు, రెండవ డోస్‌ను స్వీకరించే పదిలక్షల మందిలో 2.3 టీటీఎస్ కేసులు నమోదయ్యాయి. వ్యాక్సిన్ వల్ల తీవ్రమైన హానితోపాటు మరణాలు సంభవించాయన్న ఆరోపణలపై దావాను ఎదుర్కొంటున్న కంపెనీ, థ్రోంబోసిస్ విత్ థ్రోంబోసైటోపెనియా సిండ్రోమ్ (టీటీఎస్) అనే సైడ్ ఎఫెక్ట్‌ను కంపెనీ కోర్టులో అంగీకరించింది. ఇది కోర్టులో సంస్థ మొదటి ఒప్పుకోలు కావచ్చు. ఐరోపాలో టీకా డ్రైవ్‌లు ప్రారంభమైన కొన్ని నెలల వ్యవధిలోనే మొదటి కేసులు వెలుగులోకి వచ్చాయి. దీంతో కొన్ని దేశాలు ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్‌ను కొంతకాలం పాటు నిలిపివేసాయి. ఐరోపా దేశాలలో మహమ్మారి ప్రారంభంలో టీటీఎస్ ఎఫెక్ట్ నివేదించబడిందని నిపుణులు అంటున్నారు, అయితే ఇది భారతదేశంలో చాలా అరుదు. వ్యాక్సినేషన్ డ్రైవ్‌పై చర్చల్లో భాగమైన ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి మాట్లాడుతూ, "టీటీఎస్ చాలా అరుదైన దుష్ప్రభావం, యూరోపియన్లతో పోలిస్తే భారతీయులు, దక్షిణ ఆసియన్లలో ఇప్పటికీ చాలా అరుదు. కానీ టీకా ప్రాణాలను కాపాడిందని చూపించడానికి తగినంత ఆధారాలు ఉన్నాయి. వ్యాక్సిన్ ద్వారా కలిగిన ప్రయోజనాలు దాని నష్టాలను అధిగమించాయన్నారు. అంతేకాకుండా, ప్రమాదం అరుదైనది మాత్రమే కాదు, మొదటి టీకా తర్వాత మొదటి కొన్ని వారాలలో మాత్రమే ఎక్కువగా ఉంటుంది. చాలా మంది భారతీయులు ఇప్పటికే మూడు టీకాలు తీసుకొని చాలా కాలం అయింది. కావున ప్రమాదమేమి లేదన్నారు. కోవిడ్-19 వ్యాక్సిన్‌ల కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ భద్రతా సలహా కమిటీలో ఉన్న బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్‌లోని గ్లోబల్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గగన్‌దీప్ కాంగ్, "టీకా వేసిన కొద్దిసేపటికే టీటీఎస్ ప్రమాదం ఉందని ప్రజలకు భరోసా ఇవ్వడం చాలా ముఖ్యం. మనమందరం ఇప్పుడు వ్యాక్సినేషన్‌ను చాలా కాలం దాటిపోయామని అన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ దుష్ప్రభావాలను పేర్కొంది, సాధారణంగా స్వల్పకాలికమైన, స్వీయ-పరిమితి కలిగిన తేలికపాటి మితమైన లక్షణాలు ఈ వ్యాక్సిన్లో ఉన్నాయి. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత నివేదించిన సాధారణ దుష్ప్రభావాలు ఇలా ఉన్నాయి.. ఇంజెక్షన్ వేసిన చోట అసౌకర్యంగా ఉంటుంది. సాధారణంగా అస్వస్థత, అలసట, జ్వరం, తలనొప్పి, అనారోగ్యం, కీళ్ల లేదా కండరాల నొప్పి, వాపు, ఇంజెక్షన్ సైట్‌లో ఎరుపు, మైకం, నిద్రపోవడం, చెమట, కడుపు నొప్పి, మూర్ఛ. ఈ దుష్ప్రభావాలు సాధారణంగా తాత్కాలికమైనవి, ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేకుండా పరిష్కరించబడతాయని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. టీకాలలో ఉపయోగించే అడెనోవైరస్ వెక్టర్ ద్వారా ప్రేరేపించబడిన రోగనిరోధక ప్రతిస్పందన ఫలితంగా టీటీఎస్ ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇది ప్లేట్‌లెట్‌లను సక్రియం చేస్తుంది, రక్తం గడ్డలను ఏర్పరుస్తుంది. "ప్రజలు ఇప్పుడు స్పందించడం ఆశ్చర్యంగా ఉంది. టీకా డ్రైవ్‌లు జరుగుతున్నప్పుడు కూడా అరుదైన దుష్ప్రభావం కలిగే అవకాశం ఉందని నమోదైంది. పైగా ఇది శాస్త్రీయంగా ఆమోదం పొందింది కూడా. మహమ్మారి ఉధృతంగా ఉన్న సమయంలో టీకాలు వేయడం వల్ల కలిగే ప్రయోజనం దాని ప్రమాదాన్ని మించిపోయిందని అశోకా యూనివర్సిటీకి చెందిన త్రివేది స్కూల్ ఆఫ్ బయోసైన్సెస్‌లో బయోసైన్సెస్ అండ్ హెల్త్ రీసెర్చ్ డీన్ డాక్టర్ అనురాగ్ అగర్వాల్ చెప్పారు. ప్రస్తుతం చాలా మందిలో ఇమ్యునైజేషన్ అవసరం లేదు. ప్రస్తుతం భారతీయ జనాభాలో యాంటీబాడీ స్థాయిలు చాలా ఎక్కువగా ఉన్నాయి. కావున ఎవరూ భీతిల్లాల్సిన అవసరం లేదు.

# బయో ఫ్యూయెల్ కు కరువైన ప్రోత్సాహం"

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళి మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది.

కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం




వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ళీ%జ%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయువుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో పునరుత్పాదక ఇంధన పథకాలకు విశేష కృషి చేసింది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందు బాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇచ్చింది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతం చేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేసింది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కవగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతం చేసింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఎండల మండుతున్నాయి - జాగ్రత్తల గొడుగులు పడదాం !



సమ్మర్ హీటెక్కిస్తున్నది. వేసవి ఉష్ణోగ్రతలు జనాలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. భూమి నిప్పుల కొలిమిని తలపిస్తున్నది. ఉదయం 8 గంటలు దాటితే వేసవి తాపం, ఎండ, ఉక్కపోత వెంటాడుతున్నాయి. నేడు పగటి ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటి పాదరసం ఎగబాకుతోంది. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ హెచ్చరికలు సహితం జారీ చేసే అసాధారణ స్థాయి వరకు చేరింది. ఒక వైపు భానుడి భగభగలు, మరో వైపు ఉక్కపోతలతో జనం నీడలను వెతుక్కుంటూ పరుగిడుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకుంటూనే జీవనోపాధి పోరాటాలు కొనసాగిస్తున్నారు. మారుతున్న వాతావరణ ప్రతికూలతల ఫలితంగా వడ గాలులు, సూర్య ప్రతాపాలు తీవ్ర ప్రజారోగ్య సమస్యలకు ఊతం ఇస్తున్నాయి. వేసవి తాపాన్ని తట్టుకుంటూ మన మన పనులను చేసుకోవడానికి కొన్ని జాగ్రత్తలు, జీవనశైలి మార్పులు చేసుకోవడమే మన ముందున్న ఏకైక మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. మే మాసంలో ఎండల తీవ్రత మరింత పెరిగే ప్రమాదం ఉంది కాబట్టి పలు చిట్కాలు తెలుసుకొని తగు జాగ్రత్తలు పాటించాలి.

ఎండలకు వీలైనంత దూరంగా ఉందాం:

శరీరంపై నేరుగా మధ్యాహ్న వేళ సూర్య కాంతి పడకుండా ఉండేలా గొడుగులు, చెట్టు నీడలు, కృత్రిమ పై కప్పులు, బైకులపై పయణించే వారు చర్మాన్ని బట్టలతో కప్పుకోవడం, ముఖాన్ని కాటన్ చేతిరుమాలు లేదా టవల్‌తో కప్పుకోవడం, తలపై టోపి పెట్టుకోవడం, చల్లని ప్రదేశాల్లో ఉండే ప్రయత్నాలు, గాలి ప్రవహించే గదుల్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుందాం. శరీరంపై నేరుగా అతినీలలోహిత కిరణాలు కలిగిన సూర్యరశ్మి పడితే హీట్ స్ట్రోక్, చర్మం ముడతలు, పొడిబారి పగిలి పోవడం, వేడితో అలసట లాంటి అసౌకర్యాలు కలుగుతాయి. ఎండ నుంచి ఇండ్లలోకి రాగానే ముఖం, కాళ్ళు, చేతులు, శరీరాన్ని చల్లని నీటితో కడుక్కోవడం పాటిస్తే రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందని తెలుసుకోవాలి. ఇంటికి రాగానే ఐస్ బ్యాగ్‌తో ముఖం, మెడ, చేతులను రుద్దు కోవాలి. ఎండ నేరుగా ముఖం, తలపై పడకుండా చూసుకోవాలి. మధ్యాహ్న వేళ వంట చేయడం మానేయాలి. వంటగదిలో ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఆన్‌లో ఉంచాలి.

నీటిని ఎక్కువగా తాగడం:

ఎండకు మంచి నీరే దివ్య ఔషధం అని మరువరాదు. ఎండ, వడగాలుల్లో పని చేసినపుడు చమట రూపంలో శరీరంలోని నీటి శాతం తగ్గిపోయి ప్రమాదకర డీహైడ్రేషన్ (నిర్జలీకరణం) సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఎండల్లో తిరుగుతూ కఫీన్ రసాయనం అధికంగా ఉన్న టీ తాగడం మంచిది కాదు. వడ దెబ్బకు ఉత్తమ ఔషధంగా మట్టి పాత్రల్లోని చల్లని నీరు, చిటికెడు చక్కర/ఉప్పు కలిపిన నీళ్లు, నిమ్మకాయ రసం, కొబ్బరి నీళ్లు, ఇంట్లో చేసిన షర్బత్ ద్రవాలు, మజ్జిగ, తాజా పండ్ల రసాలు తీసుకోవడం ఉత్తమం. ఆల్కహాల్ సేవనంతో డీహైడ్రేషన్ పెరుగుతుందని గమనించి పూర్తిగా తగ్గించాలి.

తేలికపాటి సీజనల్ ఫుడ్స్ తీసుకోవడం:

నీటి శాతం అధికంగా ఉన్న మామిడి పండ్లు, పుచ్చకాయ, కీర దోసకాయ, పాలకూర, కర్బూజ, స్ట్రాబెర్రీ, ద్రాక్ష పండ్లు లాంటిని తీసుకోవడం మంచిది. వేసవిలో లభించే సీజనల్ ఫుడ్స్ తీసుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. పండ్ల రసాల కన్న పండ్లను పూర్తిగా తినడం మంచి అలవాటు. వేసవిలో గుల్కంద్?, కొద్ది ఘాటైన పెప్పర్/చిల్లీ ఫుడ్స్ వాడడం మంచిది. దోసకాయ, గుమ్మడి కాయ, పొట్లకాయ, చికెన్ గ్రేవీ, గుడ్లు లాంటి ఆహారం తీసుకోవడం ఉత్తమమని తెలుసుకోవాలి. వేసవిలో టీ, కాఫీ, ప్రోటీన్ ఫుడ్స్ వల్ల డీహైడ్రేషన్ పెరుగుతుందని గమనించి వాటి వాడకాన్ని తగించాలి.

ఇండోర్‌లో పరిమిత వ్యాయామం:

ఉదయం 7 గంటల లోపు సమీప గార్డెన్స్‌లో వాకింగ్, వ్యాయామాలు చేయడం అలవాటు చేసుకోవాలి. ఎండలో కాకుండా ఇండోర్స్‌లో శారీరక వ్యాయామం, వీలైతే స్విమ్మింగ్ చేయాలి. అతిగా వ్యాయామం చేసినపుడు డీహైడ్రేషన్ సమస్యలను కొని తెచ్చుకోరాదు. వ్యాయామం చేస్తున్నపుడు మధ్య మధ్య విశ్రాంతి లేదా బ్రేక్స్ తీసుకోవడం ఉత్తమం. వేసవిలో సరి కొత్త వ్యాయామాలు చేయడం సముచితం కాదు. తొలిసారి యోగా, జిమ్ లాంటి వ్యాయామాలు చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కాళ్లకు బూట్లు, చెప్పులు లేకుండా వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి.

ఇంటిని చల్లగా ఉండేలా జాగ్రత్తలు:

ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వాడి గదులు కూల్‌గా ఉండే విధంగా శ్రద్ధ తీసుకోవాలి. కిటికీలకు కర్టెన్స్ అమర్చుకోవడంతో ఎండ నేరుగా ఇంట్లోకి ప్రవేశించదని తెలుసుకోవాలి. మధ్యాహ్న వేళల్లో వడగాలులు ప్రవేశించకుండా కిటికీలు మూసి వేయడం, సాయంత్రం తిరిగి తెరవడం మంచిది.

నిద్రకు ప్రాధాన్యం:

అతి వేడి, అతి చల్లదనం నిద్రను భంగపరుస్తుంది. నిద్రకు ముందు స్నానం చేయడంతో శరీర వేడి తగ్గి నిద్రకు ఉపకరిస్తుంది. ప్రతి రోజు 6 – 8 గంటలు నిద్ర పోవాలి. నిద్రకు 2 గంటల ముందు వ్యాయామం చేయడం మంచిది కాదు. సాయంత్రం అతిగా తినడం, ఆల్కహాల్ తాగడం, పొగ తాగడం మానేయాలి. పడక గదికి టీవీ, సెల్‌ఫోన్, ట్యాబ్స్, ట్యాబ్లెట్స్ తీసుకురావద్దు.

సన్‌స్క్రీన్స్ వాడకం:

వేసవి తాపానికి చర్మం, తల వెంట్రుకలకు హాని కలుగుతుంది. ఎండ వల్ల సన్‌బర్న్, హీట్ రాషెస్, వెంట్రుకలు రాలి పోవడం లాంటి అనారోగ్యాలు పెరుగుతాయి. ఎండలోకి వెళ్లే ముందు చర్మానికి/వెంట్రుకలకు మాశ్చరైజర్స్, లోషన్స్, జెల్స్ వాడడం మంచిది. మన చర్మ స్వభావాన్ని బట్టి ముఖం, మెడ, ఎండ పడే శరీర ప్రాంతాలకు తగిన సన్‌స్క్రీన్ లోషన్స్ 3 గంటలకు ఒకసారి వాడడం మరువరాదు. పెదవులు పగలకుండా తగిన లిప్ స్టిక్, ఫేసియల్ వైప్స్ వాడాలి. స్ప్రే బాటిల్‌తో ముఖంపై చల్లని నీరు చల్లుకోవాలి. శరీరాన్ని తుడుచుకోవడానికి తడి కాటన్ బట్టను వాడండి.

వేసవికి తగిన తేలికపాటి కాటన్ వస్త్రధారణ:

వేసవి తాపాన్ని తట్టుకొనే తేలికైన, వదులు, పలుచని, తెల్లరంగు కాటన్ లేదా లైనెన్ వస్త్రాలు, లూజ్ పైజామా, ధరించాలి. లెదర్, అక్రైలిక్, మందపు సిల్క్ వస్త్రాలు, జీన్స్ వాడరాదు. మెడకు స్కార్ఫ్, చేతులకు గ్లౌజులు, టోపీలు, జాకెట్స్ వాడడం మంచి మార్గంగా గమనించాలి. ఉతికి ఆరేసిన బట్టలు పూర్తిగా ఎండే విధంగా చూసుకోవాలి.

వేసవి తాపం, వడదెబ్బ నుంచి రక్షణ పొందడానికి తగు జాగ్రత్తలు తీసుకుంటూనే ఆహారం, అసురక్షిత నీటి నుంచి సంక్రమించే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. వేసవి కాలంలో పిల్లలు, వృద్ధులపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరం అనిపిస్తే సాధారణ ప్రాతిపదికన డాక్టర్ చెకప్‌లు చేయించుకోవాలి. మధ్యాహ్న వేళ ఇంటిలో ఉండడం అన్నింటి కన్న ఉత్తమమైన మార్గం అని తెలుసుకొని మసలుకుందాం.

# కానరాని మీడియా స్వేచ్ఛ...

ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి. ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీనపత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం భారత స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డుకోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి.

# పెరిగిన పోలింగ్ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక**



రంగారెడ్డి జిల్లా,మే 02(వుదయం ప్రతినిధి): వేసవి తీవ్రత, పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువగా నమోదు కావడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని, వివిధ వర్గాల వారి అభ్యర్థన మేరకు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ సందర్భంగా పెంచిన సమయం అందుబాటులో ఉంటుందని సూచించారు. వాస్తవానికి సాధారణ ఎన్నికల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉండగా, ఈసారి మాత్రం ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని భారత ఎన్నికల సంఘం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెంచిందని కలెక్టర్ తెలిపారు.

పోలింగ్ సమయం పెంపు వల్ల ఉద్యోగులు, వ్యాపారస్తులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకునేందుకు మరింత వెసులుబాటు లభించిందని అన్నారు. పెంచిన పోలింగ్ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# బిజెపి పార్టీ ఇంటింటి ప్రచారం



లింగాల ,మే 02(వుదయం ప్రతినిధి): లోక్సభ ఎన్నికల్లో భాగంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ శెట్టి,విష్ణు చారి తదితర ముఖ్య నాయకులు గురువారం లింగాల మండల పరిధిలోని శాయంపేట దత్తారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో వరంగా ప్రజల దగ్గరికి వెళ్లి బిజెపి పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది.నాగర్ కర్నూల్ లోక్సభ అభ్యర్థి అయిన బిజెపి పార్టీ నుంచి భారత్ ప్రసాద్ భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కేంద్రంలో మళ్లీ బిజెపి పార్టీని అధికారంలోకి వచ్చి నరేంద్ర మోడీ ఏ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు.

## బిజెపిని భారీ మెజార్టీతో గెలిపించాలని జాతీయ ఉపాధి హామీపథకంకూలీలతోముచ్చటించిన ముచ్చర్ల జనార్ధన్



ఊరుకొండ ,మే 02(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో ఈ రోజు ఊరుకొండపేట గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలతో ముచ్చటించిన ముచ్చర్ల జనార్దన్ రెడ్డి.వారుమాట్లాడుతూ కరోన లాంటి కష్ట కాలం లో కూలీలు ఇబ్బందులు పడకుండా రెండు 2020,2021 సంవత్సరంలో ఉపాధి హామీ పని కల్పించిన నాయకుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం అని ఉచిత, వ్యాక్సిన్, ఉచిత రేషన్ ఇచ్చి పేదల పక్షాన నిలబడి అందుకున్న వ్యక్తి మే 13 తేదీన మహబూబ్ నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గా డీకే అరుణకు మీరందరూ కూడా కమలం పువ్వు గుర్తుకు ఓటు చేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని MJR కోరారుఉపాది హామీ కూలీలకు భారతీయ జనతా పార్టీ నాయకులతో కలసి మజ్జిగ పంపిణీ చేశారు

# గంధసిరి సత్తమ్మకు నివాళులర్పించిన నకిరేకల్ మున్సిపల్ చైర్మన్

**నకిరేకల్ స్వర్ణకార సంఘం సభ్యులు**



శాలిగౌరారం, మే 2 (వుదయం ప్రతినిధి ):శాలిగౌరారం మండలం తిరుమల రాయిని గూడెం గ్రామానికి చెందిన గంధసిరి సత్తమ్మ బుధవారం సాయంత్రం మృతి చెందడంతో వారికి నివాళులర్పించిన నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మరియు నకిరేకల్ స్వర్ణకార సంఘం సభ్యులు చింతోజు నవీన్, ఉరిమెళ్ళ శ్రీనివాస్ కన్నెకంటి నరేందర్ నిమ్మల సైదులు నిమ్మల శ్రీనివాస్ భూపతి రఘుపతి శ్రవణ్ చంద్రయ్య గుండగోని రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

# మల్లు రవి భారీ మెజార్టీతో గెలవటం ఖాయం

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహ, కొండపల్లి రమేష్**



గద్వాల మే 2 (వుదయం ప్రతినిధి)గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత ఆదేశానుసారము 3వ వార్డు ఇంటింటి ప్రచారంలో భాగంగా కేంద్రం యొక్క 5 గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం చేసిన 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు నెంబర్ నరసింహ కొండపల్లి రమేష్ కార్డులు పంపిణీ చేస్తూ ఐదు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది ఈనెల 13వ తారీకున జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.నెంబర్ నరసింహ కొండపల్లి రమేష్ కలిసి మాట్లాడుతూ ప్రచారంలో ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న

ఆదరణ తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాల అమలుపై విష ప్రచారం చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెప్పుతూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు తెలంగాణ రాష్ట్రానికి బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమిటి బీజేపీ పార్టీ చేసింది ఏమిటని అన్ని తెలిసే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేసే విషయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇప్పటికీ సంక్షేమ పథకాలు విషయంలో క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం ప్రతిపక్ష పార్టీలు తెలుసుకొని మాట్లాడాలని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ వల్లనే సంక్షేమ పథకాలు అనులు విషయంలో అలస్యం అవుతుంది తప్ప మరొకటి లేదని తెలిపారు ఎన్నికల కోడ్ ముగియగానే ఆరు గ్యారంటీల పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందించడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని అన్నారు ఈనెల 13వ తారీకున జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి వేయించి కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు పిలువు నిచ్చారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు నెంబర్ నరసింహ కొండపల్లి రమేష్ 3వ వార్డు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలి : మంత్రి సీతక్క



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా, మే2,(వుదయం ప్రతినిధి) : పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత బారాస ప్రభుత్వ హయాంలో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాను ఎలాంటి అభివృద్ధి పరచలేదన్నారు. ప్రాజెక్టులు, కాలువలు అసంపూర్తి నిర్మాణాలతో సాగు చేసుకునే రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోని మారుబల్ గ్రామాలకు సరైన రోడ్లు లేవని అన్ని గ్రామాలకు రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని,

ఆదివాసీలకు మౌలిక వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు కల్పించి గిరిజనులకు మెరుగైన వైద్య%శీ% అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనపరచుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విశ్వప్రసాద్,శ్యామ్ నాయక్,కోనేరు కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ఆలోచనలో ఉంది

**మంత్రి శ్రీధర్ బాబు**



జయశంకర్ భూపాలపల్లి వే 2(వుదయం ప్రతినిధి): కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ఆలోచనలో ఉన్నారని అందుకోసమే దేవున్ని ఉపయోగించుకుని ఓట్లడిగే ప్రయత్నం చేస్తున్నారని దేవుడు ఒకరు సొత్తు కాదని అందరివాడంటూ పరోక్షంగా బిజెపిపై ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాజకీయ విమర్శలు గుప్పించారు బుధవారం రాత్రి మంథనిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, సినీ నిర్మాత బండ్ల గణేష్ పాల్గొన్నారు సమావేశంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తివేసే ఆలోచన చేస్తున్నారని అన్నారు

దీనిపై మాట్లాడినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిజెపి కేసు పెట్టిందని కాంగ్రెస్ పార్టీ పక్షాన దీన్నిఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.ఆర్థిక క్రమశిక్షణ లేకుండా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పుచేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. పాంచ్ న్యాయ్, పచీస్ గ్యారెంటీ అనే కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోను ఇంటింటికి ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు మే 13 నా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి యువకుడు గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎంతో సేవ చేసిందని, ఎన్నో ప్రాజెక్ట్ లు కట్టిందని గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలు నిలబెట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలు పెంపు

**శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్ధిల్ల శ్రీను బాబు**



జయశంకర్ భూపాలపల్లి మే 2(వుదయం ప్రతినిధి):కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు పెంచుతామని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు అన్నారు గురువారం కాటారం మండల కేంద్రములో ఆంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీను బాబు అనంతరం కాటారం లో ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు,

యువతకు 30 లక్షల ఉద్యోగాలు కలిపించడం జరుగుతుందనీ అన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభా కార్డులు క్రియేట్ చేసి ఎన్సిడి పోర్టల్ లో లింక్ చేయండి

**ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు**

అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి) అయిజ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు డాక్టర్ హేమ మానస ఆధ్వర్యంలో గురువారం అందరు ఏఎన్ఎంలకు ఎమ్ ఎల్ హెచ్ పి, స్టాఫ్, సూపర్వైజర్ క్యాడర్ అందరికీ ఎన్సీడీ పై రివ్యూ, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్స్ క్రియేషన్, లింకింగ్ సంబంధించిన వివరాలు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు అందరు ఏఎన్ఎమ్ లకు తెలిపారు. ప్రతిరోజు ఎన్సిడి ఫాలోలతోపాటు ఆయుష్మాన్ భారత్ కార్డులు కూడా లింక్ చేసి ఎన్సీడీ సూపర్వైజర్ కు తెలిపాలన్నారు. కావలసిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

ఇట్టి కార్యక్రమానికి ఎన్సిడి కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్సూద్, పీహెచ్సీ సిబ్బంది ఎం పి హెచ్ ఈ ఓ ఓబులేష్, పర్వతాలు, సూపర్వైజర్లు శోభారాణి, శ్రీనివాసులు, మహంతేస్, వివిధ సబ్ సెంటర్ ఏఎన్ఎమ్ లు పాల్గొన్నారు.

# ముద్దాపూర్ గ్రామంలో గడపగడప ప్రచారం



కుకునూర్ పల్లి 02మే (వుదయం ప్రతినిధి):కుకునూర్పల్లి మండలం లో ముద్దపుర్ లో బీఎస్ఆర్ పార్టీ కీ మద్దతుగా ఇంటి ప్రచారం చేయడం జరిగింది మెదక్ లో జరిగిన అభివృద్ధి మొత్తం బీఆర్ఎస్ తోనే జరిగింది .గత ప్రభుత్వం చేసిన కుల సంఘాలు నూతన గ్రామ పంచాయతిలు కొత్త జిల్లాలు, మండలు క్రీడ ప్రాంగణాలు పార్కు లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగినవి, కాంగ్రెస్ బీజేపీ నాయకులు చెపుతున మాటలు నమోదు అనీ బీఆర్ఎస్ నాయకులు తలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మాట్లడుతూ రిప్పల స్వామి ముదిరాజ్ పార్లమెంట్ రేపు జరుగబోయే ఎన్నికల లో బీఆర్ఎస్ గెలువు ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో పాస్ వైస్స్ ఛైర్మన్ అమరేందర్, మాజి ఎంపిటిసి కొల సద్గుణ చిన్న వేంకట్ రెడ్డి అదిరాములు మంద మహేశ్ జైపల్లరెడ్డి గౌటి సంపత్ కొల శ్రీను ఎంపిటిసి భూముల గౌడ్, శంకర్ గోడుగు కిషన్ గుండు నర్సింలు సాయి శ్రీను చందు శ్రీకాంత్ అరుణ్ అంజనేయులు ప్రభాకర నరేష్ మల్లం ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో



కుకునూర్ పల్లి 02మే (వుదయం ప్రతినిధి):కుకునూర్ పల్లి మండల పరిధిలోని కుకునూర్ పల్లి చిన్నకిష్టపూర్ ,బోబ్బాయిపల్లి గ్రామాలలో గురువారం బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ కలబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలను కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే పార్లమెంటులో పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన వానిని వినిపిస్తానని తెలిపారు.మోడీ నాయకత్వంలో తాను పనిచేసి దేశ సేవకునిగా పనిచేస్తానని పేర్కొన్నారు. గరిబోల్ల దిక్కు కోట్లాడుతా అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# చామల గెలుపుతోనే భువనగిరి అభివృద్ధి



కేతపల్లి మే 2 (వుదయం విలేఖరి) కేతపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో బొడ్రాయి కి కొబ్బరికాయ కొట్టి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశానుసారం, గ్రామశాఖ ఆద్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. కార్యకర్తలంతా కష్టపడి పని చేసి నకిరేకల్ నియోజకవర్గం లో లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆరు గ్యారంటీల అమలు చేసిందని ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందడి వెంకట్రాంరెడ్డి ఎంపిటిసి సూది రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ ఎంపిటిసి కీర్తి వెంకన్న గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముదిరెడ్డి సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలకంటి వెంకట్ రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు లకపక వెంకన్న కొండ కృష్ణ నర్సిరెడ్డి మల్క సైదిరెడ్డి మెరుగుమల్ల బిక్షం రాములు వెంకటేశం నరసయ్య కొండ సోమయ్య సబ్బు సుధాకర్ రెడ్డి మెరుగుమల్ల సుధాకర్ రమేష్ గ్రామశాఖ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడే వద్దన్న మోడీని వదిలించుకుందాం: తమ్మినేని



ఖమ్మం మే 02 (వుదయం ప్రతినిధి)::ప్రపంచ కార్మిక దినోత్సవం విదేశీయులదని చెబుతూ, మేడేను రద్దు చేస్తామంటున్న ప్రధాని మోడీని, బీజేపీని లోక్ సభ లోక్ సభ ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఎదురుగా సీఐటీయూ ఆధ్వర్యాన బుధవారం నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం రద్దు చేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొస్తోందని ఆరోపించారు.

# వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమం





గద్వాల మే 2 (వుదయం ప్రతినిధి) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో, గురువారం ఉప-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.కె సిద్ధప్ప, ముగ్గురు సూపర్వైజర్లకు, ఆరోగ్య కార్యకర్తలకు, ఆశలకు వడదెబ్బ గురించి అవగాహన కల్పించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ద్వారా చేయవలసినవి, చేయకూడని అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హీట్ వేవ్ పరిస్థితులు శారీరక ఒత్తిడికి కారణమవుతాయి, ఇది మరణానికి కూడా దారితీయవచ్చని, హీట్ వేవ్ సమయంలో ప్రభావాన్ని తగ్గించడానికి, హీట్ స్ట్రోక్ కారణంగా తీవ్రమైన అనారోగ్యం లేదా మరణాన్ని నివారించడానికి, వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12.00 నుండి 3.00 గంటల మధ్య ఎండలో బయటకు వెళ్లడం మానుకోవాలని, తగినంత నీరు త్రాగాలని, వీలైనంత తరచుగా, దాహం లేకపోయినా నీళ్లు తాగాలని తేలికైన, లేత రంగు, వదులుగా పోరస్ కాటన్ దుస్తులను ధరించాలని రక్షణ కళ్లజోడు ఉపయోగించాలని తెలిపారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు/టోపీ, బూట్లు లేదా చప్పల్స్ ధరించాలి. బయట ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించండి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల మధ్య బయట పని చేయడం మానుకోండి. బయటికి వెళ్ళేటప్పుడు మీతో పాటు నీటిని తీసుకెళ్లండి. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటేడ్ శీతల పానీయాలకు దూరంగా ఉండండి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మానుకోండి. మసాలాలు కలిగిన ఆహారాన్ని తినవద్దు. మీరు బయట పని చేస్తుంటే, టోపీ లేదా గొడుగు ఉపయోగించండి. మీ తల, మెడ, ముఖం మరియు అవయవాలపై తడి గుడ్డను ఉపయోగించండి. ప్రతి ఆశ, ఆరోగ్య కార్యకర్త ఇంటింటికి తిరిగి ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్, లస్సీ, తోరణి (బియ్యం నీరు), నిమ్మ నీరు, మజ్జిగ మొదలైన ఇంట్లో తయారుచేసిన పానీయాలు వాడండి, ఇవి శరీరాన్ని తిరిగి హైడ్రేట్ చేయడానికి సహాయపడతాయి. మీ ఇంటిని చల్లగా ఉంచండి, కర్టెన్లు, షట్టర్లు లేదా సన్‌షేడ్‌లను ఉపయోగించండి. రాత్రి కిటికీలను తెరవండి. ఫ్యాన్లు, తడి దుస్తులను వాడండి. తరచుగా చల్లటి నీటితో స్నానం చేయండి.

వడదెబ్బ గురైన వ్యక్తికి చికిత్స చేయడానికి చిట్కాలు:

వ్యక్తిని చల్లని ప్రదేశంలో, నీడ కింద పడుకోబెట్టండి. తడి గుడ్డతో ఆమెను/అతన్ని తుడవండి/కోల్డ్ బాత్ చేయండి. శరీరం పై, తలపై సాధారణ ఉష్ణోగ్రత నీటిని పోయాలి. వ్యక్తికి ఓఆర్ఎస్ త్రాగడానికి లేదా నిమ్మ సర్బత్/తోరణి లేదా శరీరాన్ని రీహైడ్రేట్ చేయడానికి ఉపయోగపడే ఏదైనా ద్రవ పదార్థాలు ఇవ్వండి. వ్యక్తిని వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయండి. అదేవిధంగా వడదెబ్బ తగిలిన వ్యక్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయడానికి 108 అంబులెన్సును ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ టి. మాధుర్య , డాక్టర్ రాధిక, డిపిహెచ్ఎన్ఓ. వరలక్ష్మి , అర్బన్ సెంటర్లు సూపర్వైజర్లు ఆరోగ్య కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

# వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

-వేలేటి రాధాకృష్ణ శర్మ





కొండపాక/వుదయం:

మెదక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ లు అన్నారు.గురువారం కొండపాక మండలంలోని దుద్దెడ,రవీంద్ర నగర్, విశ్వనాథ్ పల్లి గ్రామాలలో బారాస మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అయితే,మతం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్న పార్టీ బిజెపి అన్నారు.రెండు పార్టీలకు కాలం చెల్లిందని,విద్యావంతుడైన వెంకట్రామి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించినట్టయితే ఇక్కడ ప్రాంత ప్రజల కోసం పార్లమెంటులో అనర్గళంగా మాట్లాడి ప్రజలకు న్యాయం చేస్తారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన పార్టీ అని అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేని దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు కానీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో మళ్లీ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడానికి దొంగ పరాణాళిక రూపొందించి ఎక్కడికి వెళ్తే అక్కడ దేవుళ్ళ పేరు మీద ఓట్లు వేస్తున్నాడని ఎద్దేవా చేశారు. 2001 సంవత్సరం నుండి మెదక్ పార్లమెంటు కెసిఆర్ నిలబెట్టిన వ్యక్తిని ప్రజలు గెలిపించారని, ఇప్పుడు కూడా కేసీఆర్ ఆశీర్వాదంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారన్నారు. కార్యక్రమంలో భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైబాస మండల మాజీ కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, నాయకులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, చిలుముల రామ్మోహన్, దోమల ఎల్లం, గురజాడ బాలాజీ, పిల్లి నాగరాజు, గుండెల్లి ఆంజనేయులు, కోడెల మల్లేశం,గోనే శ్రీనివాస్,దోమల దుర్గాప్రసాద్,బాల బ్రహ్మం, బోద్దుల కనకయ్య,చిక్కుడు భాను, పల్లె బాబు,నవీన్ చంద్,కర్రోల్ల యాదగిరి,నయీమ్,నవీద్, సంతోష్, తూర్పు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో అయిజ సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల బహిరంగ వేలం పాటలు






అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి) ఆయిజ పట్టణంలోని పాత బస్టాండ్ సర్కిల్లో ఉన్న సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాల కిరాయికై బహిరంగ వేలం పాట పెద్ద ఎత్తున జరిగింది. కిరాయి బహిరంగ వేలం పాటలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున దుకాణం కోసం యజమానులు పోటీ పడ్డారు. 35 మంది ఒక్కొకరు 25 వేల రూపాయల దరావత్తు చెల్లించి కిరాయి బహిరంగ వేలం పాటలో పాల్గొన్నారు. మొత్తం 16 దుకాణాలకు గతంలో నెల కిరాయి 40 వేల రూపాయలు వస్తుండగా, గురువారం జరిగిన దుకాణాల బహిరంగ వేలంలో నెలకు 1,21,200/- రూపాయలు వచ్చాయి. గతంతో పోలిస్తే 200 శాతం ఎక్కువగా వచ్చినట్లు అని తెలిపారు.

4 షాపులకు సరియైన కిరాయి రాకపోవడం తో వాటిని వాయిదా వేసి మళ్లీ బహిరంగ పాట ద్వారా యజమానులకు కేటాయిస్తా మన్నారు. మొత్తం షాపులకు అడ్వాన్సులు 7లక్షల 85 వేల రూపాయలు చెల్లించారని వాటిని డిసిసిబి బ్యాంకులో జమ చేస్తామని, దుకాణాల కిరాయి గడువు పూర్తయిన వెంటనే వారికి తిరిగి చెల్లిస్తామని తెలిపారు. వస్తున్న ఈ ఆదాయాన్ని సొసైటీ అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నట్లు అయిజ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి మల్లేష్ తెలిపారు.

# గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఓటు వేసిన ప్రజలకు గ్యారెంటీ ఉండదు.

**కాంగ్రెస్ పార్టీని, బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.**

**రైతుబంధు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణాలు ఎలా మాఫీ చేస్తుంది.**

**ఎంపీ అభ్యర్థి ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**





ఖానాపురం ,మే 02(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీలు గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఓటు వేసిన ప్రజలకు గ్యారెంటీ ఎవరు అని మహబూబాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ఎంపీ మాలోత్ కవిత, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్లమెంటు పరిధిలోని ప్రజలకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని ఈదుల చెరువు వద్ద ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీలు చేస్తున్న పనికి ఎంపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పెద్ది తోడై ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని వారు తీవ్రంగా విమర్శించారు, అలాగే బిజెపి పార్టీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని వారు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కూలీలకు ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. అలాగే రైతులకు రైతుబంధు ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణాలు రెండు లక్షల వరకు ఎలా మాఫీ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులను మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలను చేస్తుందని వారు దుయ్యబెట్టారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని తెలుపుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలా ఓటు వేస్తారని ప్రజలకు తెలుపుతూ ఈనెల13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరఫున నిలబడిన నాకు మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను నాయకులను కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే యాకూబ్ పాషా, నాయకులు ఎస్కే మౌలానా, గుగులోతు బాలు, వేల్పుల లింగయ్య, వల్లే కుమారు, బైరెడ్డి దామోదర్ రెడ్డి, మల్యాల మధుకర్ రావు, ఎస్ కే జానీ, పసునూరి వెంకన్న, చీమల వంశీ, ఎర్రబెల్లి అనిల్, పసునూరి ప్రశాంత్, భరత్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో కాంగ్రెస్ మోసం

-దేవి రవీందర్





కొండపాక(కుకునూరు పల్లి)/వుదయం:

రాష్ట్రంలో దొంగలు పడ్డ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉన్నదని ఆచరణ సాధ్యం కానీ 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ గెలిచిందని కొండపాక వైస్ ఎంపీపీ,ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. గురువారం కుకునూరు పల్లి మండలం లకుడారం, ముద్దాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అంతకుముందు ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఓటు వేసి గెలిపించాలన్నారు. బిజెపి కాంగ్రెస్ చెప్పే మాయమాటలు నమ్మవద్దని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా అంటేనే పోరాటాల గడ్డ అని మెదక్ జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లు ఆకుల భద్రప్ప, కోలా శ్రీనివాస్, బచ్చలి, మైపాల్, కిరణ్ కుమార్ చారి, ఎంపిటిసి భూములు గౌడ్, నాయకులు కంకణాల మల్లేశం ,కోరే చరనప్ప, కర్ణాకర్ ,కృష్ణ గౌడ్ ,సంతోష్ గుప్తా, దేవి నర్సింలు, చింతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బి అర్ ఏస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంకు హాజరైన:

**ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు**





అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి) అయిజ పట్టణంలో రెడ్డి (రాయల్) ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన అలంపూర్ తాలూకా ముఖ్య కార్యకర్తల సమావేశంకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు మాట్లాడుతూ నేడు జరిగిన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఎంపీ ఎలక్షన్స్ ఉన్నందుకు మన బి అర్ ఏస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా నిలిచిన ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ సీనియర్ నాయకులతో ,పార్టీ ముఖ్య నేతలతో కార్యకర్తలతో వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్. పార్టీ సీనియర్ నాయకుడు ఏక్లాస్ పురం నరసింహా రెడ్డి, అయిజ పట్టణ కేంద్రంలోనీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, సింగిల్ విండో డైరెక్టర్ల,, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబెర్స్, మాజీ చైర్మన్లు, మాజీ వైస్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం.

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు.**





ఖానాపురం ,మే 02(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్ గెలిపె లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బుధరావుపేట, అయోధ్యనగర్ గ్రామాల్లోని ఇంటింటా బిజెపి ప్రచారం నిర్వహించి అనంతరం ఉపాధి కూలీలు పనులు చేస్తున్న వద్ద ప్రచారం నిర్వహించి ఇంటింటికి బీజేపీ స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో 91వ బూత్ అధ్యక్షుడు గోలి అరవింద్ రెడ్డి, కో ఆర్డినేటర్ శ్రీరామోజు సతీష్, డివిజన్ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బూడిద ముకేశ్, ఎస్ టి సెల్ మోర్చా మండల అధ్యక్షుడు ఈసం లక్ష్మినారాయణ, నాయకులు బుడిగ తిరుపతి, మద్దోజు చందు, నీలారపు వరుణ్, ఓరుగంటి పుల్లయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కబ్జాదారుల నుండి లక్ష్మమ్మ అవ్వ ఆలయ స్థలం నేటితో విడుదల



అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుంచి పచ్చర్ల లక్ష్మమ్మ అమ్మవారి ఆలయ స్థలం ఆక్రమనకు గురై అనేక వివాదాలు చోటు చేసుకున్నవి. అయితే గత కొంత కాలంగా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గమనించి ఆక్రమణదారులని స్థలంలో నుంచి తొలగించి కంచె వేయడంతొ గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

ఎందుకంటే ఎన్నో ఏళ్లుగా వివాద కారణంతొ అమ్మవారికీ మొక్కులు చెల్లించుకోలేక, పూజలకీ నోచుకోక బాధపడిన పచ్చర్ల గ్రామ ప్రజలు, ప్రభుత్వ అధికారుల స్థల వివాదాన్ని పరిష్కారం రద్దు చేసి మళ్ళీ అమ్మవారి సేవలకు అవకాశం కల్పించిన ప్రభుత్వ అధికారులు, లోకాయుక్త కోర్టు, రెవెన్యూ, మండల పరిషత్, పంచాయితీ సెక్రెటరీ, రాజోలి పోలీస్ సిబ్బంది అందరికి అభినందనలు తెలుపుతూ గ్రామస్థులు, సొసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ ఎల్ సి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి

నారాయణపేట జిల్లా మే 02 ( వుదయం ప్రతినిధి) లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, నారాయణపేట జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్ కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవిఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు.

లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా







చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కేంద్రం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని అన్నారు. సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలన్నారు.

సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు.

పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 70 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని చెప్పారు.

సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. శాంతియుత వాతావరణం ఈ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఎస్పీ వివరించారు.

## బూర గెలుపుకై బిజెపి ప్రచారం




మర్రిగూడ, మే 02, (వుదయం ప్రతినిధి ) : భువనగిరి బిజెపి లోక్ సభ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై మర్రిగూడ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. భువనగిరి లోక్సభ అభివృద్ధి బూర నర్సయ్య గౌడ్ తోనే సాధ్యమవుతుందని, మరోసారి మోడీని ప్రధానమంత్రిని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పందుల రాములు గౌడ్, వెనేపల్లి శ్రీనివాసరావు, వెంకటంపేట శేఖర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## లోక సభ ఎన్నికల పోలింగ్ సమయం పొడిగించిన ఈసీ..

**జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్.**




మహబూబాబాద్ జిల్లా మే 02(వుదయం ప్రతినిధి) : లోక్ సభ ఎన్నికల పోలింగ్ సమయాన్ని మరో గంట పాటు పొడిగిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఉత్త ర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ సింగ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


ఈ నెల 13 న జరగనున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా (16 ) మహబూబాబాద్ పార్లమెంట్ లోని అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో డోర్నకల్ , మహబూబాబాద్, నర్సంపేట నియోజక వర్గాలలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ( ఈసీ) ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. గత ఎన్నికల నియమావళి ప్రకారం ఉదయం 7 నుండి 5 గంటల వరకు కొనసాగిన ఎన్నికల ప్రక్రియను వేసవి ఎండ తీవ్రత ఉన్న నేపథ్యంలో ఒక్క గంట సమయాన్ని పెంచారని, ఈ అవకాశాన్ని నియోజక వర్గ ఓటర్లు వినియోగించు కోవలసిందుగా జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

## చంద్రుపల్లి, నాగపెల్లి గ్రామల ప్రజలు ఉపాధి లేక వలసలు



జయశంకర్ భూపాలపల్లిమే 2(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లలోని మహాదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి, నాగపెల్లి గ్రామల ప్రజలు ఉపాధి లేక వలసపోతున్నారని యువజన అధ్యక్షుడు కొండగొర్ల సంతోష్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. గోదావరి లో అపారమైన ఇసుక నిలువలు ఉన్నాయని దీనిని దృష్టిలో ఉంచుకొని ఇసుక క్వారీలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. గత కొంత కాలంగా ఆయా గ్రామాల ప్రజలకు ఉపాధి కరువై వలస వెళ్ళుతున్నారని గతంలో చంద్రుపల్లి,నాగేపల్లి ప్రజలు ఇసుక క్వారీలు మంజూరుచేయాలని జిల్లా కలెక్టర్ కు వినతులు అందించినట్లు తెలిపారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి గోదావరిలో ఇసుక నిల్వలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి త్వరలో ఇసుక క్వారీలు మంజూరు చేయిస్తామని అన్నారని వెల్లడించారు. ఇప్పటివరకు ఎలాంటి స్పందనలేదు. జిల్లా కలెక్టర్, భూగర్భజలశాఖ అధికారులు స్పందించి గోదావరిలో క్వారీలు మంజూరు చేయించి ప్రజలకు ఉపాధి కల్పించి వలసలను ఆపాలని విజ్ఞప్తి చేస్తున్నారు తెలిపారు.

## రేండ్లగూడ శివారులో అగ్నిప్రమాదం



జన్నారం,మే 2(వుదయం ప్రతినిధి) మండలంలోని రేండ్లగూడ గ్రామ శివారులోని చేనులో ఆరబోసిన మక్కల కు ప్రమాదవశత్తు నిప్పు అంటుకొని మంటలు చెలరేగడంతో అగ్నిప్రమాదం సంభవించిందని ఏఈఓ త్రిసంధ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సమీపంలోని మంటలు ఎగసి పడడంతో గ్రామస్తులు భయపడి నీటితో ఆర్పడానికి ప్రయత్నించగా మంటలు చల్లారక పోవడంతో 100 కు సమాచారం అందించగా పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ అప్రమత్తమై ఫైర్ సిబ్బంది సహాయంతో వెళ్లి మంటలను ఆర్పారు. ఈ అగ్ని ప్రమాదంలో ముడికె ఐలయ్య కు చెందిన ఒక ఎకరంలో పండిన ఆరబోసిన మక్కలు,11 పైపులు,తొట్ల నారాయణ కు చెందిన 30 పైపులు,సంధ వేణి లింగన్నకు చెందిన 15 పైపులు మంటల్లో పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయని,సుమారు అరవై వేల రూపాయల ఆస్తి నష్టం సంబంధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఎన్ఎఫ్ఓ లక్ష్మీనారాయణ,బి.శ్రీనివాస్,ఎఫ్ఎం బి.వేణుగోపాల్,డిఓపి రమేష్,పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్,రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఆర్యవైశ్యులు అండగా నిలవాలి

### ఆర్యవైశ్యుల సమ్మేళనంలో కాంగ్రెస్ నేతలు



నాగర్ కర్నూల్ వే 02(వుదయం ప్రతినిధి) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీకి ఆర్యవైశ్యులు అండగా నిలవాలని ఎల్లవేళలా వారికి అండదండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అన్నారు బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఒక బంకిట్ హాలులో ఏర్పాటుచేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తూ అందరికీ మాట్లాడే స్వేచ్ఛ జీవించే హక్కుతో పాటు వ్యాపార హక్కులు కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఆర్యవైశ్యులు అండగా నిలవాలని రాబోయే ఐదు సంవత్సరాలలో వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గత శాసనసభ ఎన్నికలలో ఆర్యవైశ్యులు అండగా నిలవడం వల్లే డాక్టర్ రాజేష్ రెడ్డి విజయం సాధించారని అదేవిధంగా మల్లురవి విజయానికి కూడా ఆర్య వైశ్యులు ముందుకు రావాలని కోరారు. డాక్టర్ మల్లు రవి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొంది రాజకీయాలలో 30 సంవత్సరాలకు పైగా కొనసాగుతూ సేవలు అందిస్తున్నారని అయోధ్య రామ మందిరం అందరికీ ఆదర్శమేనని దానిని సాకుగా చూపి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాలన్నారు రాజకీయాలలో కుల మతాల వల్ల అభివృద్ధి జరగదని విద్వేషాలు వస్తాయని అన్నారు. ప్రజాస్వామ్యం కూడా కావాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు రాష్ట్రంలో బిజెపి ప్రభావం లేదని బిఆర్ఎస్ కూడా కుటుంబానికి పరిమితం అవుతుందని అన్నారు ఈ సమావేశంలో వందలాది మంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

## అరుణ్ కుమార్ గెలుపుకై కృషి చేద్దాం

**–'తుడుందెబ్బ "పిలుపు.**



కొత్తగూడ మే 02(వుదయం ప్రతినిధి ):మానుకోట పార్లమెంట్ బరిలో ఆదివాసీ ల రాజకీయ మనుగడ కోసం భారత రాజ్యంగం లోని ఆదివాసీల హక్కులు,చట్టాలు పరిరక్షించడం తో పాటు ఆదివాసీల అస్తిత్వమే ధ్యేయం గా ఈ నెల 13వ తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి గా బలపర్చిన రాష్ట్ర అధ్యక్షులు డా :మైపతి అరుణ్ కుమార్ గారి సింహం గుర్తు పైన ఓటు వేసి ఎన్నికల్లో భూర్జవ రాజకీయు పార్టీలకు ఆదివానుల సత్తాను నిరూపించాలని తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి డా :అరుణ్ కుమార్ కు ఆదివాసీల అమూల్య మైన ఓటును వేయాలని అకాంక్షిస్తూ ఆదివాసీల ను దోపిడీ భూర్జవ రాజకీయ పార్టీలైన కాంగ్రెస్,బి ఆర్ యస్,బీజేపీ లు కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్నాయని ఆదివాసీలను రాజకీయంగా అస్థిర పరుస్తూ అన్నీ రంగాల్లో వెనుక బాటుకు గురి చేస్తున్నాయని ఆదివాసీలు తమ జాతి మనుగడకు విఘాతం కల్గిస్తున్న భూర్జవ రాజకీయ పార్టీలు ఓట్లకోసం ఆదివాసీల వద్దకు వస్తే నిలదీయాలనీ ఆదివాసీల రాజకీయ మనుగడను కాల రాస్తున్న పార్టీలను ఆదివాసీలు వెలి వేయాలని జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అరుణ్ కుమార్ కు తమ అమూల్య మైన ఓటును సింహం గుర్తు పై వేసి ఆదివాసీ జాతి అస్తిత్వం ను కాపాడు కోవాలని పిలుపునిచ్చారు కార్యక్రమం లో అలెం జంపయ్య,కుంజ నర్సింగరావు,సిద్దబోయిన లక్ష్మీనారాయణ,బుర్కా పవన్ వజ్జ జయంధర్,సిద్దబోయిన ఉపేందర్,లు పాల్గొన్నారు.

## బూర నరసయ్య గౌడ్ అధిక మెజార్టీతో గెలిపించాలి



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం : మే వుదయం ప్రతినిధి : ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఘర్ ఘర్ బీజేపీ సంపర్కాభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలపై ఓటర్లకు వివరిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తవిటి రామిరెడ్డి బూత్ అధ్యక్షులు మక్తాల లింగయ్య గౌడ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి పవన్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## కోరం పుల్లయ్య భౌతికదేహాన్ని సందర్శించిన బయ్యారం కాంగ్రెస్ నాయకులు.




బయ్యారం మే 02(వుదయం ప్రతినిధి) :ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీకోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య వారి స్వగ్రామం కోయగూడెం టేకులపల్లి మండలం నందు స్వర్గస్తులైనారని తెలిసి వారి భౌతిక కాయాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో బయ్యారం మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, బయ్యారం పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ములుకూరి వీరారెడ్డి, భూక్యా ప్రవీణ్,జాగత్రావ్ పేట ఎంపీటీసీ బానోత్ మోహన్,మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల శ్రీనివాస్,ఎస్ టి సెల్ జిల్లా నాయకులు బానోత్ రాము నాయక్,రాసామళ్ళ నాగేశ్వర్రావ్,బయ్యారం పట్టణ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,జిల్లా యూత్ కార్యదర్శి వెంకటపతి, పగడాల శ్రీనివాస్,పెద్దిని వెంకటేశ్వర్లు, భూక్య రవి నాయక్ చెరుకుపల్లి నర్సయ్య, ఆర్ సి పురం మాజీ ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి వ్యక్తికి తీవ్ర గాయాలు



నారాయణపేట టౌన్ మే 02 ( వుదయం ప్రతినిధి) మరికల్ చౌరస్తాలో అకస్మాత్తుగా శీతల పానీయాల దగ్గర సిలిండర్ పేలి ఓ వ్యక్తి తలపై పడటంతో తీవ్రగాయాల పాలు అయ్యాడు. సంబంధించిన వివరాలు స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పాలమూరు పట్టణానికి చెందిన పల్ల గోపాలకృష్ణ కోటకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. బుధవారం డ్యూటీ ముగించుకొని కోటకొండ నుండి మరికల్ కు చేరుకున్నాడు. మరికల్ చౌరస్తా దగ్గర శీతల పానీయాల దగ్గర పాలమూరు వెళ్లేందుకు బస్సు బస్సు కోసం నిరీక్షిస్తున్నాడు. అంతలోనే పక్కనే ఉన్న శీతల పానీయాల దగ్గర ఉన్న సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో అక్కడున్న వారు పరుగులు తీశారు. పళ్ళ గోపాల్ సైతం పరుగులు తీయడంతో తన తల పైన ఆ సిలిండర్ పడిపోయింది.దీనితో తలకు తీవ్ర గాయాలు అయ్యి రక్తస్రావం జరిగింది. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన స్థానికులు ఆయనను హుటాహుటిన పాలమూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుండి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. గురువారం తెల్లవారుజామున ప్రత్యేక చికిత్సలు నిర్వహించి వైద్యులు ఆపరేషన్ చేయించారు.మరో రెండు రోజులపాటు అపస్మారక స్థితి ఉంటుందని దాన్ని తర్వాత మరోసారి ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయనతోపాటు మరికల్ కి చెందిన మరో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి అని స్థానికులు తెలిపా

## ఉచిత బస్సు మహిళల శాపంగా మారిందా ప్రయాణికులకు తప్పని తిప్పలు



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం మే వుదయం ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఫ్రీ బస్సు శాపంగా మారిందా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పై నుంచి ప్రతినిత్యం వెళ్లే బస్సులు బస్టాప్ వద్ద ఆగట్లేదు అని ప్రయాణికులకు సరైన బస్టాండ్ కూడా లేని దుస్థితి... ఉన్న కాస్త బస్టాండ్ కూడా వేసవికాలంలో మోటార్ సైకిల్ పార్కింగ్ కు పరిమితమైంది. ఉచిత బస్సు సౌకర్యంతో ఉరుకుల పరుగుల తో ప్రయాణం సాగుతున్నది బస్సు ఆపకుండా వెళ్తే వచ్చిపోయే ప్రవేటు వాహనాలను కూడా ప్రయాణం చేయాల్సి వస్తుందని ఉచిత బస్సులు ఉన్న కూడా ప్రైవేట్ వాహనాలలో కూడా ఎక్కువ మొత్తంలో రూపాయలు చెల్లించి వెళ్లాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొత్త బస్సులను కొనుగోలు చేసి భువనగిరి మోత్కూరు రూట్లో ప్రయాణికులు సరిపడే విధంగా ఎక్కువ బస్సులు నడపాలని మహిళలు కోరుతున్నారు.

# ఇష్టారీతినా బ్లాస్టింగ్.. నిబంధనలకు పాతర

**బ్లాస్టింగ్ వల్ల పక్క పంట పొలాలకు వాటిల్లుతున్న నష్టం**
**పంట భూమి బీడు భూమిగా మారిన వైనం**
**బెదిరింపులకు పాల్పడుతున్న మైనింగ్ కాంట్రాక్టర్, సిబ్బంది**

ముధోల్, మే2 (వుదయం ప్రతినిధి)ముధోల్ :ముధోల్ మండల కేంద్రం నుండి విట్టోలి గ్రామానికి వెళ్లే దారిలో పాచవ్వ గుట్ట వద్ద 425 గల సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో గత కొన్నేళ్లుగా గాయత్రీ మినరల్స్ పేరిట మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయి.ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకుండా మైనింగ్ తవ్వకాలు జరుపుతున్నారు. అనుమతులు ఏ మేరకు ఉన్నాయో కానీ వందల ఫీట్ల లోతు తోడుతున్నారు. పని ప్రదేశంలో అనుమతుల ప్రకారం చేపట్టవల్సిన చర్యలు ఏ మాత్రం కనుచూపు మేర కూడా కనబడవు.పని ప్రదేశంలో ఉండాల్సిన వర్క్ ఆర్డర్ కాపీ ఉండదు. గతంలో స్థానిక గ్రామభివృద్ధి కమిటీ వారు అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని తమ గ్రామ సంపదను నిబంధనలకు విరుద్ధంగా కొల్లగుడుతున్నారని అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని పనిని అపి వేశారు. అయిన వారు ఎవరిని బేఖాతరు చేయకుండా వారి పనులు నిత్యం చేస్తున్నారు.వీరు చేపడుతున్న మైనింగ్ ప్రదేశంలో ఎవరికీ ఎలాంటి సమాచారం తెలుపకుండా బ్లాస్టింగ్ చేస్తారని పక్కనున్న వ్యవసాయ దారులు ఆరోపిస్తున్నారు. ఇక మైనింగ్ అధికారులు ఎప్పుడొచ్చి దీన్ని చూస్తారో లేక కాంట్రాక్టర్ కి చుట్టం ల వ్యవహారిస్తారో వారి తీరు అర్థం కావడం లేదు. మైనింగ్ అధికారుల అండతోనే ఇదంతా కొనసాగుతుందేమోనని పలువురు ఆరోపిస్తున్నారు. ఇతరుల నష్టాలపై సంబంధం లేకుండా తమకు అడ్డె ఎవరు లేరని తోడేళ్ల లాగా చుట్టూ భద్రత లేకుండా తోడి కోట్లల్లో దందా నడుపుతున్నారు.చుట్టూ పక్కల వ్యవసాయ దారులు తమకు నష్టం జరుగుతుందని తెలిపే ప్రయత్నం చేయగా అక్కడున్న కాంట్రాక్టర్,వారి సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బ్లాస్టింగ్ జరపడంతో అక్కడున్న చుట్టూ పక్కల వ్యవసాయ చేనులలో పెద్ద పెద్ద రాళ్లు పడి పంట పండించుకోవడానికి వీలు లేకుండా బీడు భూములుగా మారే ప్రమాదం వాటిల్లింది.ఇంత పెద్ద మొత్తంలో నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ జరిగితే స్పందించే అధికారులు కరువయ్యారు. ఇక్కడ చేపడుతున్న బ్లాస్టింగ్ స్థానిక సిఐ, ఎస్సై ని అడగ్గా ఇది తమ పరిధిలో రాదని దాటవేస్తున్నారు.క్వారీ పక్కనున్న వ్యవసాయ దారుడు తమకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కి ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విట్టల్ తెలిపారు.



**బ్లాస్టింగ్ తో పండించే భూమి బీడు భూమిగా మారింది**

క్వారీ పక్కగల వ్యవసాయ రైతు పాచవ్వ గుట్ట వద్దనున్న క్వారీ లో ఇష్టమొచ్చినట్లుగా బ్లాస్టింగ్ జరుపుతున్నారు. వాళ్లు జరిపే బ్లాస్టింగ్ తో తమ పంట పొలాల్లో రాళ్లు పడుతున్నాయి. దాంతో పంట పండించే భూమి బీడు భూమిగా మారింది. ఉన్న బోరు బావుల్లో రాళ్లు చేరి నిరూపయోగంగా మారాయి. బ్లాస్టింగ్ తో తమకు తీవ్ర నష్టం జరుగుతోందని మైనింగ్ చేపడుతున్న సిబ్బందిని వేడుకోగా బెదిరింపులకు గురి చేస్తున్నారు.ఎలాంటి కనికరం అడ్డు అదుపు లేకుండా ఎప్పుడంటే అప్పుడే బ్లాస్టింగ్ చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాల వారికీ కనీస సమాచారం అందించడం లేదని దీంతో ఎప్పుడేం జరుగుతుందోనని భయాందోళన కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వీరిపై దర్యాప్తు జరిపి తమకు తగు న్యాయం చేయాలని కోరారు.

# పారిశుద్ధ్య కార్మికులకు ఒక పూట సెలవు ఇవ్వండి:సీఐటీయూ డిమాండ్



గద్వాల మే 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఒక పూట సెలవు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఒక్క గద్వాల పట్టణ మున్సిపాలిటీలో మాత్రమే పారిశుద్ధ్య విభాగంలో 160 మందికి పైగా కార్మికుల పనిచేస్తున్నారని వీరికి ప్రస్తుతం ఆదివారం ఒక పూట గురువారం ఒక పూట మాత్రమే సెలవు ఇస్తున్నారని అన్నారు. ఎండల తీవ్రత పూర్తిగా ఎక్కువగా ఉన్నందువల్ల ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పని చేయించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇదే విషయమై గతంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదని అన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత రోజువారీగా 44 డిగ్రీలు పైగానే నమోదవుతున్నదని దీనివల్ల పారిశుద్ధ్య విభాగం లో పని చేస్తున్న కార్మికులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఎండలు తీవ్రంగా ఉన్నాయని, వడగాలులు అధికంగా ఉన్నందున ప్రజలు నిర్ణీత సమయాల లోనే బయటకు రావాలని కోరారని అటువంటిది పారిశుద్ధ కార్మికులు నిరంతరం ఎండలోనే పనిచేస్తున్నారని కాబట్టి పారిశుద్ధ కార్మికులకు సైతం ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందే విధంగా ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పని చేయించుకొని మిగతా సమయం సెలవు ఇవ్వాలని కోరారు. కార్మికులు ఎండల తీవ్రతను తట్టుకోలేక తీవ్ర అస్వస్థతకు గురైతు తరచూ ఆసుపత్రుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది అన్నారు. కావున తక్షణమే పారిశుద్ధ కార్మికులకు ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనిచేయించి మిగతా సగం సెలవు రోజుగా ప్రకటించాలని, జిల్లాలోని మిగతా మూడు మున్సిపాలిటీలో కూడా ఇదే రకమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి యూనియన్ పట్టణ అధ్యక్షుడు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని 160 సార్లు మార్చిందే కాంగ్రెస్ పరిరక్షిస్తున్నది బిజెపి

**కుర్చీ కదులుతుందని రేవంత్ జుటకోర్ మాటలు**



నారాయణపేట జిల్లా మే 02 ( వుదయం ప్రతినిధి )బిజెపి రాజ్యాంగం మారుస్తుంది అని రిజర్వేషన్లు ఎత్తి వేస్తుందని సి ఎం రేవంత్ పదే పదే ప్రకటిస్తుండడం పట్ల బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ తీవ్ర స్థాయిలో మండి వడ్డారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసలు రాజ్యాంగాన్ని 160 సార్లు మార్చింది కాంగ్రెస్ పార్టీయే నని చరిత్ర తెలుకోకుండ మాట్లాడడం సి ఎం.అవివేకానికు నిదర్శనం అన్నారు.ఇందిరా గాంధీ రాత్రికి రాత్రి రాజ్యాంగాన్ని మార్చి దేశంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని తెలుసుకొని మాట్లాడాలన్నారు.చరిత్ర తెలియకుండా బిజెపిపై బురదజల్లడం మానుకోవాలన్నారు.సి ఎం కు పాకిస్తాన్ కు,బంగ్లాదేశ్ కు స్వాతంత్రం ఎప్పుడు వచ్చిన విషయం కూడా తెలియకుండా మాట్లాడుతున్నాడని అన్నారు.దేశానికి దిశ దశ చూపింది గుజరాతి లేనని అన్నారు.ఆనాడు గాంధీ కాంగ్రెస్ ను రద్దు చేయమని చెప్పారని,తెలంగాణకు విముక్తి కలిగించిన నేత సర్దార్ పటేల్ గుజరాతి లేనని అన్నారు.నాటి నుంచి నేటి వరకు ఇటలీ కాంగ్రెస్ నడుస్తున్నదన్నారు.ముస్లిం సంతుస్తికరణ కాంగ్రెస్ లోనే ఉందన్నారు.నిజంగా తెలంగాణ పై ప్రేమ ఉంటే సెప్టెంబర్ 27ను అధికారికంగా నిర్వహిస్తామని ప్రచారంలోనే ప్రకటించాలని సిఎం రేవంత్ కు డిమాండ్ చేశారు. తన పదవి పై తనకే నమ్మకం లేక మతి స్థిమితం కోల్పోయి బిజెపి,ఆర్ ఎస్ ఎస్ పై విమర్శలు చేస్తున్నాడని అన్నారు.ముందు ఆరు గ్యారెంటులు అంటూ అధికారంలోకి వచ్చి ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని అన్నారు.వాటిని అమలు చేసి బిజెపిపై విమర్శలు చేయాలన్నారు జుట కొరు సిఎం కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సి ఎం. రేవంత్ ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి ,పార్టీ నాయకులు బిజెపి అభ్యర్థి డి కె. అరుణమ్మ పై జుగుప్సాకరంగా మాట్లాడుతూ మహిళా అన్న గౌరవం లేకుండా విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ అభ్యర్థికి మహిళలే బుద్ధి చెబుతారని నాగు రావు నామాజీ హెచ్చరించారు.బిజెపి అభ్యర్థి డి.కే.అరుణను దొరసాని గర్విష్టి అని నిందించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు.కింది స్థాయి నుంచి వచ్చానని చెప్పుకుంటున్న వంశీ చందర్ మహిళల గురించి మాట్లాడే తీరు ఇదేనా అని ప్రశ్నించారు.అరునమ్మ పార్టీలు మార్చి వచ్చిందని అంటున్న వంశీ చందర్ మి సిఎం రేవంత్ ఎన్ని పార్టీలు మారలేదని,మాజీ ఎంపి.జితేందర్ మారని పార్టీ అంటూ ఉందా అని ప్రశ్నించారు.గురువింద తన నలుపు ఎరగదన్నట్లు సి ఎం రేవంత్,అభ్యర్థి వంశీ చందర్ వ్యవహారం ఉందన్నారు.నోరు అదుపులో పెట్టుకోక పోతే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఆరునమ్మ కోడలు నర్సిరెడ్డి మనవరాలు ఎమ్మెల్యే పర్నికమ్మ ముందే అవమానకరంగా మాట్లాడిన పర్ణికమ్మ లో చలనం లేకపోవడం శోచనీయమని అన్నారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రాజీనామా చేసి వంశీ చందర్ కు బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు లక్ష్మి శ్యామ్ సుందర్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్,బిజెపి జిల్లా కార్యదర్శి సుజాత,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్,జిల్లా దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు కృష్ణ,సోషియల్ మీడియ జిల్లా కన్వీనర్ కిరణ్ దాగే, జె వై ఎం జిల్లా నాయకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో విస్తృత ప్రచారం చేస్తున్నా కాంగ్రెస్ నేతలు.

**ఉపాధి హామీ కూలీలను బలరాం నాయక్ కు ఓటు వెయ్యాలని ప్రచారం.**





బయ్యారం మే 02(వుదయం ప్రతినిధి) :బయ్యారం పరిధిలోని గట్టు ముసలమ్మ తల్లి దేవాలయం ప్రాంతంలో బయ్యారం, కట్టుగూడెంకి సంబందించిన ఉపాధి హామీ కూలీలను కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ చేతి గుర్తుకు ఓటు వెయ్యాలాని కోరుతూ ప్రచారం చేసిన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి బయ్యారం పాక్స్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయ్యింది అని,కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా 6 గ్యారంటీలని 100 రోజుల్లో అమలు చేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రేపు జరిగే ఎన్నికలలో దేశంలో రాబోయేధి ఇండియా కూటమి అని రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం అందరు చేతి గుర్తుకు మీ ఓటు వేసి బలరామ్ నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించి పార్లమెంటు కి పంపించాలనీ అని అన్నారు,ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ రెడ్డి, కంబాల ముసలయ్య,గుగులోత్ కిషన్ నాయక్,ములుకూరి వీరారెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్,తిరుమల శైలజ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమణి,పార్వతి వేల్పుల శ్రీనివాస్,కొండపల్లి లక్ష్మి,మూల ఉషారాణి,తగిర నిర్మలా రెడ్డి,మండ రేణుక, సూరం లక్ష్మి, పగడాల శ్రీనివాస్,చెరుకుపల్లి నర్సయ్య,వెంకటపతి,రామానాదం,చల్ల గోవర్ధన్,గంగావత్ రవి నాయక్, జయమ్మ,నందిపాటి బావాని.తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎంను గెలిపిస్తే ఉచిత విద్య, వైద్య కల్పనకు కృషి చేస్తాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున
- జహంగీర్ కు మద్దతుగా విస్తృత ప్రచారం



మర్రిగూడ, మే 02, (వుదయం ప్రతినిధి) : లోక్ సభ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు ఉచితంగా విద్య వైద్యం అందించేందుకు కృషి చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున తెలిపారు. గురువారం మర్రిగూడ మండలం తమ్మడపల్లె,తిరుగండ్లపల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. సిపిఎం అభ్యర్థిని గెలిపించినట్లయితే ఉపాధి హామీ రోజు కూలి 600 రూపాయలతో పాటు, 210 రోజుల పని దినాలు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. రోజుకో పార్టీ మారే నాయకులను నమ్మొద్దని, దేశాన్ని విచ్చినం చేయడానికి రాజ్యాంగాన్ని తొలగించడానికి కుట్రలు చేసేవాళ్లను ఓడించాలని పిలుపునిచ్చారు. మే 13న జరిగే పోలింగ్ రోజు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మహమ్మద్ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, వెంకటయ్య, అంజయ్య చారి, దామెర లక్ష్మి, ఆయిలు కృష్ణయ్య, ప్రతాపరెడ్డి, అమృత, యాదమ్మ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# మంగనూరులో ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతం....



నాగర్ కర్నూల్ మే 02(వుదయం ప్రతినిధి) జిల్లాలోనిబిజినపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మంగనూరు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం నాడు నిర్వహించిన ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు లట్టుపల్లి ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ మేఘనా రెడ్డి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో వేసవి తాపాన్ని తట్టుకొనుటకు ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని అన్నారు.తాగునీరు పెద్దలు కనీసం 15 నుంచి 17 గ్లాసులు తాగాలని చిన్నారులు తొమ్మిది నుంచి పదకొండు గ్లాసుల త్రాగునీరు ప్రతిరోజు తీసుకోవాలన్నారు.

నిత్య కూలీలు మధ్యాహ్నం 11.30లోపు పనులు చేసి,ముగించుకోని ఇంటికి చేరుకోవాలని అన్నారు. శిబిరంలో 56మంది రోగులను పరీక్షించగా అందులో దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులను, చర్మవ్యాధిగ్రస్తులను,అలర్జీ రోగులను పరీక్షించి,చికిత్స మందులు అందజేసినట్టు తెలిపారు.శిబిరంలో ప్రతి ఒక్కరికి సాధారణ బిపి, మరియు షుగర్ రక్తపరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్ట్ దివ్య ఆరోగ్య కార్యకర్త టీ.యాదగిరి ఆశా కార్యకర్తలు బాలమని, అనిత,నాగమ్మ, గ్రామస్తులు రోగులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఈ.వి.ఎం. యంత్రాల ఎఫ్.ఎల్.సి నిర్వహణ

**ఫస్ట్ లెవెల్ చెకింగ్ ను పరిశీలించిన,**
**ఎన్నికల సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,**



నాగర్ కర్నూల్ మే 02(వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అదనంగా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎంల) ఫస్ట్ లెవెల్ చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను తనిఖీ చేసిన సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, గురువారం జిల్లా లో పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరములో జరుగుతున్నఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ప్రక్రియను ను ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్,సాధారణ పరిశీలకులు, రుచేస్ జైవన్షీ, లతో కలిసి పరిశీలించారు. ఈవీఎం, వివి ఫ్యాట్, బ్యాలెట్ బాక్స్ ల పనితీరు ను ఈసీఐఎల్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 19 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నందున పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు, రెండు (2 )బ్యాలెట్ యూనిట్ ల అవసరం వున్నందున, అదనపు ఇవిఎం లను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కు అదనంగా బ్యాలెట్ యూనిట్స్ 1300 వచ్చాయని , వాటికీ మొదటి లెవల్ చెకింగ్ చేయడం జరుగుతుందని, రెండు రోజుల్లో ఈవీఎంల తనిఖీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఎఫ్ ఎల్ సి ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ , నిబంధనలు తూ .చ తప్పకుండ పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయం లో అన్ని జాగ్రతలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమము లో అదనపు కలెక్టర్, సీతరామారావు,ఎన్నికల సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# అయిజ పెదవాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే సామూహిక ఆమరణ నిరాహార దీక్షలకైనా సిద్ధం

## అయిజ అఖిలపక్ష కమిటీ హెచ్చరిక



అలంపూర్ మే 2 (వుదయం ప్రతినిధి)అయిజ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉన్న సమీకృత కూరగాయల మార్కెట్ ఆవరణలో అయిజ పెదవాగుపై బ్రిడ్జిని వెంటనే ప్రారంభించాలని కోరుతూ అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘ నాయకులు, దళిత సంఘాలు, కుల సంఘాలు, రైతు సంఘాలు ఏకతాటిపై వచ్చి అయిజ పెదవాగుపై బ్రిడ్జి నిర్మించకపోతే తీవ్ర పోరాటానికి సిద్ధమని ప్రకటించారు. గతంలో అయిజలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలలో అందరం కలిసికట్టుగా పోరాడామని అనేక విజయాలు సాధించామని ఇప్పుడు కూడా బ్రిడ్జి నిర్మించే పోరాటంలో పనిచేయుటకు సిద్ధమని తీర్మానించారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ఒకే మాట ఒకే బాటగా ఈ సమస్యపై ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. ప్రజాప్రతినిధులు ఎవరైనా అయిజ ప్రజల బాధలు దృష్టిలో ఉంచుకొని పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. తాత్కాలిక పరిష్కారం చూప కుండా, బ్రిడ్జి పూర్తి నిర్మాణం బీటీ రోడ్డుతో సహా వేసి వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని వక్తలు అధికారులకు సూచించారు. అన్ని పార్టీల నాయకులు దయచేసి బేషాజాలు వదిలి ప్రజల కోసము, బ్రిడ్జి సమస్య పరిష్కారం కొరకు ఎలాంటి పోరాటాలకైనా సిద్ధమని అఖిలపక్ష కమిటీ సమావేశంలో కమిటి పిలుపునిచ్చి%శీ%ది. ఈ సమస్య పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆమరణ నిరాహార దీక్షకు చేయడానికి కూడా వెనుకాడమని ఈ సందర్భంగా వక్తలు తీర్మానించారు.

మొదటి దశలో సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి వచ్చే సోమవారం రోజు కలెక్టర్ కి కమిటీ వినతి పత్రం ఇవ్వాలని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈనెల 20వ తేది వరకు ప్రభుత్వమునకు సమయం ఇచ్చి ఆ తర్వాత ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని అఖిలపక్ష కమిటీ సభ్యులుతెలియజేశారు. కనుక అయిజ మండల ప్రజలు బ్రిడ్జి ప్రారంభం అయ్యే వరకు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# తిరోగమన దిశలో మోడీ ఆర్థిక విధానాలు.!

## – ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ



హనుమకొండ, మే 01(వుదయం ప్రతినిధి) : గత పది సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలుపరిచిన సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విధానాలతో 90% ప్రజలు అస్తవ్యస్తానికి గురైనారని రాష్ట్ర ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్,ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ అభిప్రాయపడ్డారు. ఈ రోజు కాకతీయ విశ్వవిద్యాలయం, దూరవిద్య కేంద్రంలోని పూలే ప్రాంగణంలో ప్రజాసంఘాలు,ఉద్యమకారులు,ప్రజాస్వామ్యవాదులు సంయుక్తంగా రూపొందించిన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం,సామాజిక న్యాయాన్ని కాపాడుకుందాం, కాంగ్రెస్ నూ గెలిపించుకుందాం అనే రెండు పేజీల కరపత్రం ప్రజా సంఘాల రాష్ట్ర వైస్ చైర్మన్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ ఆవిష్కరించారు. అనంతరం ఆచార్య కూరపాటి మాట్లాడుతూ మోడీ ముందు చూపు లేని కారణంగా 70శాతం ఉన్న దేశ సంపద అత్యున్నత స్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలకే అందుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ సర్కార్ పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ,ఉప్పు, పప్పు మీద జీఎస్టీ వేసి సామాన్యుల ఉసురు తీస్తున్నదని,దానితో సగటు మనిషి బడ్జెట్ తలకిందులై పేదలు,నిరుపేదలుగా మారడానికి కారణమైందని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో 67% పరోక్ష పన్ను కేవలం పేద వర్గాల పైనే వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలలో బీసీల వాటా నింపకుండా నిర్లక్ష్యం చేస్తుందని,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఓబీసీల కోట 27శాతం ఉండగా అందులో 10శాతం కూడా నింపకుండా దాటవేస్తుందని,బీసీని అని చెప్పుకునే నరేంద్ర మోడీ ఓబీసీలకు ఏరకంగా కూడా న్యాయం చేయలేదని ఈ వర్గాలు మదనపడుతున్నాయన్నారు. అందుకోసం తెలంగాణలో మార్పు కోరుకున్నట్లే మోడి ప్రభుత్వాన్ని సాగనంపడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కరపత్రాలు పంపిణి చేయాలనీ తెలంగాణ సమాజానికి పిలుపునిచ్చారు. ఇంకా ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైఎస్ చైర్మన్,పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఓబీసీల కులగణన చేస్తామని గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఓబీసీల కులగణన చేయకుండా తాత్సారం చేసిందని,55శాతం ఉన్న ఓబీసీలు కన్నెర్ర చేస్తే వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించడం తథ్యం,అణగారిన వర్గాలు మోడీ కి బై బై చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అందుకోసం అంబేద్కర్ ఇచ్చిన ఆయుధం ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ గునిగంటి శ్రీనివాస్,పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ మందా వీరాస్వామి, డాక్టర్ వంగల సుధాకర్, బిక్కు నాయక్, డాక్టర్ సుదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి సిపిఎం పార్టీలోకి భారీ చేరికలు.!

## సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఓడించండి..!

## – జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి



హనుమకొండ, మే 02(వుదయం ప్రతినిధి) : హనుమకొండ నగరంలో పేదల కాలనీల అభివృద్ధి, పట్టాలు వచ్చేంతవరకు పేదల కోసమే సిపిఎం నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు ఈరోజు పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీల చేరికల సందర్భంగా జరిగిన సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగింది. బిఆర్ఎస్ నాయకుడు మంద మల్లేశం ఆధ్వర్యంలో హనుమకొండలోని వివిధ కాలనీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు చేరగా వారికి పార్టీ కండువా కప్పి సిపిఎం లోకి జిల్లా కార్యదర్శి, కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం చుక్కయ్య, టి ఉప్పలయ్యలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ.... గత ఎనిమిది సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేదలకు అనేక భ్రమలు కల్పించి టిఆర్ఎస్ లో చేర్పించుకున్నారు. వారి భ్రమలను ఛేదించి సిపిఎం అయితేనే పేదల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని భావించి తిరిగి సిపిఎంలోకి వీరంతా చేరడం సంతోషమని ఆయన అన్నారు. పాలక పార్టీలు ప్రజలను భ్రామ్మల్లో ఉంచుతూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తారని ఆయన అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పేదలపైన భారాలు మోపుతూ నిరుద్యోగం, పేదరికం, ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలం చెందారని ఆయన మండిపడ్డారు. దేశభక్తి ముసుగులో ప్రభుత్వ సంస్థలని కార్పొరేట్ వ్యక్తులకు అమ్మేస్తున్నారని ఆయన విమర్శించారు. వీటిపై ప్రజల దృష్టిని మలచడం కోసం కులం, మతం పేరుతో వైశ్యామ్యాలు సృష్టిస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బాటంగా ప్రకటించారు. కాబట్టి భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలు రక్షించాలన్న ప్రభుత్వ సంస్థలు రక్షణ, పేదల సమస్యల పరిష్కారం కావాలంటే బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. లిసిపిఎం పార్టీలో చేరిన వారు మంద మల్లేష్ తో పాటు ఒంటెల పాపయ్య, చిట్టి పెల్లి అమృత, మియాపురం తిరుపతి ,మడికంటి రాజు, తోగరి బిక్షపతి, మడాల అనిత, జనగాం యమున, అరిగెల రాజా రాజేశ్వరి,నామోజు లక్ష్మి, కనకం సదానందం, భోగి స్వప్న, అల్లి కళ,పానుగంటి కమల, కడివండి లలిత,ఎండి ఆసిన్ తో పాటు 200 కుటుంబాలు చేరాయిలిఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, గొడుగు వెంకట్, మంద సంపత్ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోనకల్ గ్రామపంచాయతీలో ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రారంభం :ఈఓ రేగొండ రాహుల్



జన్నారం,మే 2(వుదయం విలేకరి) మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నామని ఈవో రేగొండ రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రోజున ఆయన మాట్లాడుతూ 13న పార్లమెంటు ఎన్నికలు జరగనున్నందున ఉన్నతాధికారుల సూచనల మేరకు గ్రామంలోని ఓటర్లందరికి ఓటర్ స్లిప్పులను పంచాయతీ సిబ్బందిచే పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రాహుల్, పంచాయతీ సిబ్బంది అశోక్ పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి



శాయంపేట, మే 2, (వుదయం ప్రతినిధి)మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని శాయంపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన వీదుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్,కారోబార్ మోహన్,రమేష్ అంగన్వాడీ టీచర్స్,జ్యోత్స్న,రమ,రత్నమాల, పుష్ప గ్రామ పంచాయతీ సిబ్బంది యాకయ్య, మహిపాల్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి రైలులో సాధారణ భోగీలను ఐదుకు పెంచాలి

## ప్రధానమంత్రి దివ్య సన్నిధికి దేశవ్యాప్త కోటి ఉత్తరాల విజ్ఞప్తి.!

## – భోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్



విజయనగరం, మే 02(వుదయం ప్రతినిధి) : ప్రతి రైలులో సాధారణ భోగీ ల సంఖ్యను ఐదుకు పెంచాలని ఐదు సాధారణ భోగీల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సాధన సమితి జాతీయ కన్వీనర్ తెలంగాణ వాసి, జాతీయఅవార్డు గ్రహీత–డాక్టర్ పరికిపండ్ల అశోక్ దేశవ్యాప్త ఉద్యమ కార్యక్రమములో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి ఉత్తరాల కార్యక్రమం విజయనగరం జిల్లా కేంద్రంలో విశ్రాంత బ్యాంకు అధికారి తాటిచెర్ల పరమహంస అధ్యక్షతన కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని ఆర్కే డిగ్రీ కాలేజీ సెమినార్ హాలులోనిర్వహించారు.

ఐదు సాధారణ భోగీల సాధన కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాల గాంధీ మార్గంలో ఉద్యమాన్ని వివిధ ప్రాంతాల్లో ప్రజలను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా సుమారు 80 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అనధికార అంచనా ఉండగా, ఈ ప్రయాణంలో జనరల్ బోగీల్లో ప్రయాణించే సామాన్యుల పరిస్థితి దయనీయంగా ఆగమ్య గోచరంగా ఉంటుందని,సీట్లు తక్కువగా ఉండటం,బోగీల్లో స్థలం లేకపోవడం, తొక్కిసలాటలు, గాయాలు, కొన్ని సందర్భాల్లో తీవ్ర గాయాలై చిన్నారుల ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని భారతదేశంలోని ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా – టు, ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రైసినా హిల్స్ ,న్యూఢిల్లీ–110011. చిరునామాకు మన బాధను, డిమాండ్ ను అభిప్రాయాల్ని తెలుపుతూ ఉత్తరం రాసి పంపాలని కోరారు. వివరాలకు 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, ఉపాధ్యాయ బృందం విజ్జి, రామ లీల,విద్యార్థిని విద్యార్థులు ఉత్తరాలు రాసి పోస్ట్ డబ్బాలో వేశారు.

# ఆదివాసీ బిడ్డను లక్ష మెజార్టీ తో గెలిపించాలని... పూనెం సాయి దొర ..

**ఏజెన్సీ లంబాడీలకు జీరో ఓటింగ్ చూపాలి...**



వెంకటాపురం వే 2(వుదయం ప్రతినిధి)మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల పర్యటనలో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతమైనటువంటి వెంకటాపురం మండలంలో వివిధ గ్రామాల్లో పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహణ జరిగింది అనంతరం గొండ్వానా సంక్షేమ పరిషత్ పూనెం సాయి ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి కుమార్ మాట్లాడుతూ. లంబాడీల వలన ఆదివాసీలు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో పూర్తిగా నష్టపోతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో చేర్చబడిన లంబాడీలను తొలగించే లక్ష్యంగా అన్నారపు (మైపతి) అరుణ్ కుమార్ ఉన్నారని తెలిపారు. పార్లమెంట్ బరిలో అందుకే గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలైనటువంటి కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లు మొత్తంగా కూడా మూడు లక్షలు జనాభ ఉన్న లంబాడి సామాజిక వర్గానికి ఎంపీ టికెట్స్ కేటాయించిన సందర్భంలో 4 లక్షలు ఓట్లు ఉన్న ఆదివాసీలకు ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా ఎంపీ టికెట్ ఇవ్వలేదు అందుకే బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా ఎంపీ ఎన్నికలల్లో స్వతంత్ర అభ్యర్థిగా సింహం గుర్తుతో ఎన్నికల బరిలో నిలుస్తున్న నన్ను అమూల్యమైన ఓటు వేసి గెలిపించుకొని పార్లమెంటుకు పంపాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు. రాబోయే భవిష్యత్తులో జాతి అంతరించిపోకుండా యువత మేలుకోవాల్సినటువంటి అవసరం ఉందని ఆదివాసి సమాజం ఐక్యతతో అధిక మెజార్టీతో గెలిపించి ఆదివాసి బిడ్డను పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ ప్రచారంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు గట్టిపల్లి అర్జున్,సుమంత్,కుర్సం ఆదివాసీ గూడెం ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల ఎత్తివేసేందుకు భాజపా కుట్ర



హైదరాబాద్ మే 2: ఓబీసీ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేసిందని అందులో భాగంగానే అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించి బీసీలకు కల్పించలేదని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కల్పించకుండా, మహిళా బిల్లులో బీసీ మహిళకు నబ్ కోట కల్పించకుండా చేయడమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం బీసీ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు, ప్రస్తుతం జరిగే లోక్ సభ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొంటున్న బిజెపి అగ్ర నేతలు మోదీ, అమిత్ షా, నడ్డాలు అరవై శాతం జనాభా ఉన్న ఓబీసీలకు భరోసా ఎందుకు కల్పించలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు కులగనన చేయాలని బీసీలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్న బీసీ కులగలను అంశాన్ని కనుమరుగు చేయడానికి కుట్ర చేస్తున్నారని సామాజిక రిజర్వేషన్లను పొమ్మనకుండా భాజాప ప్రభుత్వం పొగ పెడుతుందని జాజుల ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకూర్మ బీసీ నాయకులు వరికుప్పల మధు మహేష్ మీరు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేటలో అన్యక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడండి.

**నర్సంపేట పట్టణం ప్రభుత్వ భూముల ఆక్రమణపై ఎమ్మార్వో ఆర్డీవో స్పందించాలి.**
**దళిత ప్రజాసంఘాల జేఏసీ, బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్.**



నర్సంపేట వే 02(వుదయం ప్రతినిధి) :నర్సంపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో దళిత ప్రజా సంఘాల జేఏసీ బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ భూములను కాపాడాలి అంటూ నిరసన, ధర్నా నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళ్ళేపెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ అధ్యక్షులు దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ పూలేవారసుల రాజ్యం అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, పంజాల రాజ్ గౌడ్ జనపోరాట సమితి రాష్ట్ర బాధ్యులు గుంటి వీర ప్రకాష్ దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ పై ఎమ్మార్వో ఆర్డీవో స్పందించాలి. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ భూములలో సర్వే చేసి బోర్డులుఏర్పాటు చేయాలనిబోడిమాండ్ చేశారు. అదేవిధంగా నర్సంపేట పట్టణంలోని గాంధీ నగర్ లో స్వర్ణకారుల వీధి 13 వార్డులో గతం కొన్ని సంవత్సరాల కింద దాదాపుగా 3 సంవత్సరాలు పైగానే దాత దొడ్డ మోహన్ రావు తన ఇంటిని మరియు కాళీ స్థలాన్ని ప్రభుత్వానికి గతంలోనే అప్పగించారు. ప్రభుత్వానికి అప్పగించిన తర్వాత భవనము నిరుపయోగంగా ఉన్నదని కొంతమంది కుట్ర దారులు దాదాపుగా రెండున్నర కోట్లు విలువ గల భవనము మరియు ఖాళీ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని దానిని కూల్చి అక్రమ నిర్మాణాలు చేపట్టడం పైన స్థానిక ఆర్డిఓ ఎమ్మార్వో స్పందించి దానిపైన న్యాయ విచారణ చేపట్టాలని దళిత ప్రజా సంఘాల జేఏసీ బీసీ సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తూ ఈ అక్రమ నిర్మాణం పట్ల స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అక్రమానికి గురైన భవనాన్ని ప్రభుత్వ కార్యాలయంగా మార్చే విధంగా అధికారులను ఆదేశించాలని పత్రికా ముఖంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి దళిత ప్రజా సంఘాల జేఏసీ బీసీ సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఉద్యమ ప్రతినిధులు బిసి కులాల నర్సంపేట నియోజకవర్గ నాయకులు శ్రీరామోజు మురళి, బిసివై పూలే వారసుల రాజ్యం పట్టణ అధ్యక్షులు గుడికందుల సంతోష్ , స్వర్ణకార బీసీ సంఘం నాయకులు శ్రీరామోజు కుమారస్వామి, గట్టు నాగరాజు, రవి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజలకు చేరువగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ..



అచ్చంపేట 2024 మే02 (వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ జిల్లా.... అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నియోజకవర్గ ప్రజానీకానికి అందుబాటులో సామాన్యులకు చేరువగా ఉంటున్నారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉప్పునుంతల మండల పరిధిలోని తిప్పాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలతో చెట్టుకింద కూర్చొని అందరి సమస్యలు విని పరిష్కారం కోసం కృషి చేస్తానని రాబోయే ఎంపి ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి డాక్టర్ మల్లురవి ని గెలిపించాలని అభ్యర్థించారు.ఎమ్మెల్యే అంటే ఏసీ కార్లలో వచ్చి వెనక్కి తిరిగిపోయే ఎమ్మెల్యేలను చూశాము కానీ ఇలా సామాన్యులతో కలిసి నేలపై కూర్చొని అందరి బాగోగులు వింటూ కలిసి పోయే ఎమ్మెల్యేను ఇప్పుడే చూస్తున్నామని గ్రామస్తులు చెప్పుకొచ్చారు.ఎమ్మెల్యే అంటే పాలకుడు కాదు సేవకుడు అనే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండేవారు అని ప్రజలంతా స్వేచ్ఛా సమానత్వంతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాయకత్వంలో ప్రజా పాలనలో నిరూపితం అయిందని అంటున్నారు.



ఆత్మకూర్ ఎం : ప్రయాణికులు వేచి ఉండు బస్టాండులో మోటార్ సైకిల్ దర్శనం

## బి ఆర్ ఎస్ తోనే అట్టడుగు వర్గాల అభివృద్ధి.

.. మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య ..





లక్షెట్టిపేట మే 2 (వుదయం విలేఖరి): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3, వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపెల్లి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శాతరాజు రాజన్న, కోఆప్షన్ సభ్యుడు నూనె ప్రవీణ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, పెట్టెం తిరుపతి, చుంచు తిరుపతి, గోల్కొండ సత్తయ్య, గోపి, అశోక్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## జోరందుకున్న బిజెపి ఇంటింటి ప్రచారం



నారాయణపేట టౌన్ మే 02 ( వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా నారాయణపేట పట్టణంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తమ ప్రచారాని ముందుకు సాగిస్తున్నారు.ఇందులో భాగంగా 19వ వార్డులో బిజెపి నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో డీకే అరుణాను గెలిపించాలని వారు కోరారు. అంతేకాక గడిచిన పది సంవత్సరాల పాటు నరేందర్ మోడీ హయాంలో ప్రతి నిరుపేదకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేశారని వచ్చే మరో ఐదు సంవత్సరాలలో ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తారని ఇందుకుగాను ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి మరోసారి నరేందర్ మోడీని ప్రధానమంత్రిగా కొనసాగించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోహన్, పోషల్ రాజు లతోపాటు కురువగేరి, గొడుగు గేరి వీధి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు విజయవంతంగా నిర్వహించాలి.!

### – జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ, మే 02(వుదయం ప్రతినిధి) : మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరిధిలోని 254మంది ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపివోలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెండో విడత శిక్షణ కార్యక్రమం కొనసాగుతుండగా జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా పీవో, ఏపీవో, ఓపివోలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానానికి మూడు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని అన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పివోలు,ఏపీవోలు, ఓపివోలు కృషి చేయాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, షేడ్ నెట్, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వేసవి దృష్ట్యా పిఓలు, ఏపీవోలు, ఓపివోలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్బంగా శిక్షణ కార్యక్రమం గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శంకర్ కుమార్, పరకాల, గీసుకొండ తహసిల్దార్లు భాస్కర్, రియాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### ఎమ్ పి. అభ్యర్థి మల్లు రవి ని గెలుపించుకుందాం

### జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జ్జి సరితమ్మ



గద్వాల మే 2 (వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం బిజ్వారం, అమరావాయి,ఎల్కూర్,పాల్వాయి గ్రామాలలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజక వర్గ ఇంచార్జ్జి సరితమ్మ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, సినీనటి దివ్య వాణి, మాజీ జెడ్పి చైర్మన్ బండారు భాస్కర్ హాజరై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగం మారుస్తుందని, రిజర్వేషన్లు తీసేస్తుందని, కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే మీ హక్కులను, రాజ్యాంగన్ని పరిరక్షిస్తుందన్నారు. ఉపాధి కూలి కి 400 వస్తాయని, 200 యూనిట్స్ కరెంట్ ఉచితంగా, అలాగే పేదవాళ్ళకి గ్యాస్ సిలండర్ 500 కి, ఇక్కడికి కాలువలు, నీళ్లు, నిధులు వస్తాయి. మీరు చేయాల్సిన పని రాహుల్ గాంధీ కి ఓటు వేయాలని కోరారు.ఎస్సీ, ఎస్టీ వాటి ఉప కులాలకు ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు. ఆగస్టు 15 లోపు రైతు రుణ మాఫీ చేస్తా అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు అంటే కచ్చితంగా అమలు చేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్,ఓబిసి జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి, బిజ్వారం శ్రీనివాస్ రెడ్డి, అల్వాల రాజశేఖరరెడ్డి, గోవింద్, గోకారన్న, సత్యరెడ్డి, ఎల్కూర్ తిమ్మప్ప, నర్సింహులు, పాల్వాయి భాస్కర్ రెడ్డి, అయ్యప్ప, ముని, ధోని ఆంజనేయులు, తిమ్మప్ప, గోపాల్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై బీజేపీ పార్టీ ది ద్వంద వైఖరి

### వర్గీకరణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కి పూర్తి మద్దతు: ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి ఇన్చార్జి కొండ్ర శంకర్ మాదిగ



ఎండపల్లి, మే 02(వుదయం విలేఖరి): ఎస్సీ వర్గీకరణ పేరుతో బిజెపి పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తూ మాదిగలడు మోసం చేసిందని, ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జ్ కొండ్ర శంకర్ మాదిగ పేర్కొన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు గురువారం ఎండపల్లి మండల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.స్థానిక ఎమ్మార్పీఎస్ నేతలతో కలసి వారు మాట్లాడుతూ బిజెపి పార్టీ గత పార్లమెంటు ఎన్నికల్లో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి మదిగలని మోసం చేశారని మరో సారి మాదిగలు బీజేపీ నీ నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. బీజేపీ మనువాద దళిత వ్యతిరేక పార్టీ గా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితులకు న్యాయం జరుగుతుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో గడ్డం వంశీ కి మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కొట్టే పల్లి దుర్గాప్రసాద్ మాదిగ, లింగంపల్లి లక్ష్మణ్ మాదిగ, ధర్మపురి ఇన్చార్జి శనిగరం మల్లేష్ మాదిగ పలువు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన.!



హనుమకొండ, మే 02(వుదయం ప్రతినిధి) : ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు అవగాహన స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరరగుతుందని మెప్మా ప్రాజెక్టు అధికారి బద్రు పేర్కొన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలో అడ్వకేట్స్ కాలనీ సిరి ఆపార్ట్మెంట్లో ఓటు హక్కు వినియోగం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను చ్కైతన్యపరిచారు. కార్యక్రమంలో మెప్మా డి.ఎంసీ, ఏడి.ఎంసీ, సీఓలు తదితరులు పాల్గొన్నారు. పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు అవగాహన స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరరగుతుందని మెప్మా ప్రాజెక్టు అధికారి బద్రు పేర్కొన్నారు.

ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలో అడ్వకేట్స్ కాలనీ సిరి ఆపార్ట్మెంట్లో ఓటు హక్కు వినియోగం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను చ్కైతన్యపరిచారు. కార్యక్రమంలో మెప్మా డి.ఎంసీ, ఏడి.ఎంసీ, సీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీల గైర్హాజరు బాధాకరం - ఇంఛార్జి ఎంపీపీ కట్కూరి వెంకటేష్ గౌడ్

### – సర్వసభ్య సమావేశం వాయిదాపై అసంతృప్తి



మర్రిగూడ, మే 02, (వుదయం ప్రతినిధి) :మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు గైర్హాజరవ్వడం బాధాకరమని ఇన్చార్జి ఎంపీపీ కటుకూరి వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను చర్చించాల్సిన ప్రజాప్రతినిధులే వారి విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని, పార్టీలకతీతంగా మండల అభివృద్ధికి పాటుపడాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆయన తెలిపారు. ఐదేళ్లుగా హాజరైన వారు నేడు ఓ బీసీ బిడ్డ ఎంపీపీగా బాధ్యతలను నిర్వహించడం సహించలేకనే కొంతమంది ఇటువంటి చర్యలకు ఉపక్రమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, వట్టికోటి శేఖర్, చెరుకు శ్రీరాం గౌడ్, పగడాల రఘు, పోలె సైదులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శనివారం జరిగే బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



గద్వాల మే 2 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల అధ్యక్షులకు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, బూతు అధ్యక్షులు, ప్రజలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన శనివారం సాయంత్రం 4:00 గంటలకు తెరు మైదానం లో భారీ బహిరంగ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కేంద్ర సహకార ప్రసారాల శాఖ సహాయ మంత్రి మురుగన్, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణమ్మ, ఎంపీ రాములు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ హాజరు కానున్నారు.

కావున ఇట్టి కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం.

....ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు....











లక్షెట్టిపేట మే 2 : (వుదయం విలేఖరి):కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు.గురువారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఎల్లారం, కొత్తూరు, వెంకట్రావు పేట, కొత్త కొమ్ముగూడెం, పాత కొమ్ముగూడెం, దౌడపల్లి, చందారం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...... మే 13న జరగబోయే పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీకృష్ణ నీ భారీ మెజారిటీ గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగాలి రమేష్, నవాబ్ ఖాన్, గుత్తికొండ శ్రీధర్, ఆమీర్ ఖాన్, చింత అశోక్, బియ్యాల తిరుపతి, అంకతి శ్రీనివాస్, పెద్ద వెంకటేష్, రాందిని చిన్న వెంకటేష్, అన్నం చిన్నన్న, చెరుకు వెంకన్న కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో స్వీప్ అవగాహన ర్యాలీ.!




హనుమకొండ, మే 02(వుదయం ప్రతినిధి) : జిల్లా ఎలక్షన్ అధికారి, కలెక్టర్ ఆదేశముల మేరకు గురువారం రోజున లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్ర%శీ% వద్ద డాక్టర్లు, సిబ్బందితో కలసి అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. మదన్మోహన్ రావు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యాకూబ్ పాషా ఆద్వర్యంలో స్వీప్ అవగాహన ర్యాలీని ప్రారంభించినారు. అనంతరం సమ్మయ్య నగర్ మీదుగా 100 ఫీట్ రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ మే 13 వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికలలో విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అనంతరం 100 ఫీట్ రోడ్ జంక్షన్ లో మానవ హరామ్ నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, సీహెచ్ ఓ మాధవ రెడ్డి, హెల్త్ సూపర్ వైసర్ బాబు, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, రవీందర్, ఏఎన్ఎం లు, ఆశా లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాదేవ్ పూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక...



అచ్చంపేట 2024 మే02 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...బల్మూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కీ బిగ్ షాక్ తగిలింది.గురువారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండల పరిధిలోని మహాదేవ్ పూర్ గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విధి విధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను చూసి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరామని అన్నారు. మండల్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాసాల లక్ష్మయ్య గౌడ్, ద్యాసని సునీల్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు నాయకత్వం లో మాజీ డిప్యూటీ సర్పంచ్ రాజు,వార్డ్ మెంబెర్ బాలిరెడ్డి, రాంబాబు, రెనయ్య,జగతయ్య, బాలస్వామి, మహేష్ గౌడ్, బాలగౌడ్,నిరంజన్,లక్సయ్య రేనా రెడ్డి,రాజేందర్ రెడ్డి, విష్ణు వర్షన్ రెడ్డి,సలుకుటి గోపాల్ రెడ్డి, యాదగిరి చారీ,ఎలకొండ పర్వతాలు,ఎలకొండ మహేష్, సురివి వెంకటయ్య,చెన్నమోని వెంకటయ్య,సాటు చిన్న కాశన్న, వారిగంటి శంకర్,దుద్దు సత్యం,ఎండి పాష,మెండెం మధు, వారిగంటి వెంకటేష్ తదితరులు చేరటం జరిగింది. ఈ కార్యక్రమం,గోపాల్ రెడ్డి,జగత్ రెడ్డి,కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాసాల శ్రీనివాస్ గౌడ్,జాజాల మాధవయ్య,వెంకటయ్య, మహేష్, రాము,మోహన్ గౌడ్, చిన్నా రెడ్డి,తిరుపతి రెడ్డి, బాల గౌడ్,అరవింద్ రెడ్డి, ఎలకొండ హుషయ్య, బత్తుల రమేష్,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇక్కడ విధులు ఎక్కడ ?

- అందుబాటులో ఉండని వైద్యులు
- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేక రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నా ప్రజలు



%యాదాద్రి భువనగిరి / గుండాల మే 02 వుదయం ప్రతినిధి : గుండాల మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు కొందరు జీతాలు గుండాల మండలం పేరు మీదగా తీసుకుంటున్నారు కానీ వీళ్లు ఎక్కడ కనిపించారు ప్రజలు అనుకుంటున్నారు వెల్మజాల్లో ఉన్న ఆయుర్వేద వైద్యశాలలో అధికారులు ఉ ఒడరు కానీ జీతాలు తీసుకుంటున్నారు దానికి తోడు గుండాల మండల కేంద్రంలో పశు వైద్యశాలలో సిబ్బంది ముగ్గురు పేర్లు ఉంటాయి ఫోన్ నెంబర్లు ఉంటాయి విధులకు హాజరుకారు వీరికి రాజకీయ నాయకులు అండ దండలు సంబంధిత అధికారుల అండదండలు ఉన్నందున డ్యూటీలు చేయడం లేదు దాదాపుగా సంవత్సరం ఇదే విధులు ఎప్పుడు చూసినా గోడమీద డోర్ల మీద అవే స్లిప్పులు ఉంటాయి వీళ్ళు మాత్రం డ్యూటీకి రారు జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు ఏం చేస్తున్నారు వీళ్ళ మీద పర్యవేక్షణ లేదా మరి వీళ్ళు ప్రభుత్వాన్ని ప్రజలను మోసం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ ను గుండాల మండల ప్రజలు వేడుకుంటున్నారు గుండాల మండలంలో అందుబాటులో ఉండని వైద్యులు ఆరకూర సేవలపై మండిపడుతున్న పట్టించుకోని అధికారులు పాలకులు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వంతో గుండాల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పనితీరు ఆడింది ఆట పాడింది పాట అన్నట్లుగా ఉంది ఈ ఆసుపత్రులలో వైద్యులు అందుబాటులో లేక రోగులు అవస్థలు పడుతున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విధులకు డుమ్మా కొడుతున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో భారీ ఎత్తున ఎగిసిపాడిన మంటలు



యాదాద్రి భువనగిరి గుండాల మే 02 వుదయం ప్రతినిధి : గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపాడిన ఘటన గుండాల మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. సీతారాంపురం నుండి మాసాన్ పల్లి చెరువు వరకు మంటలు వ్యాప్తి చెందాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో రైతు పాలడుగు రమేష్ గడ్డివాముతో సహా పైపులు తగలబడిపోయాయి, రైతు గాదేపాక గాలయ్య మోటారు, పైపు, స్టార్టర్ తో పాటు బాయి దగ్గర ఉన్న వస్తువులు అన్ని కాలి బూడిదయ్యాయి. పాలడుగు యాదగిరి బర్రెలు అంటుకునే పరిస్థితి రావడంతో బలవంతంగా తెంపుకొని పరుగులు తీసాయి. కరెంటు ట్రాన్స్ఫారం దగ్గరకు మంటలు వచ్చి స్తంభానికి ఉన్న బంచి కేబుల్ తగలబడిపోయింది. మంటలు అదుపుతప్పి మాసాన్ పల్లి చెరువు వరకు పోతూనే ఉన్నాయి ఇంకా ప్రమాదము జరిగే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే వారికి తగు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

# భువనగిరి పార్లమెంటు సిపియం అభ్యర్థి యం.డి. జహాంగీరును గెలిపించాలని గుండాలలో ఇంటింటి ప్రచారం



యాదాద్రి భువనగిరి గుండాల మే 02 వుదయం ప్రతినిధి : భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి యం.డి జహాంగీరును గెలిపించాలని కోరుతూ గుండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని పదేండ్ల పాలనలో దేశంలో పెట్రోలు,డీజిల్,వంట గ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలు,నిరుద్యోగం,ఆకలి,దరిద్రం,రైతుల ఆత్మహత్యలు,యస్సి,యస్టీ, బిసి మహిళలు మైనార్టీలపై దాడులు,దౌర్జన్యాలు అత్యాచారాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.గుత్తా పెట్టుబడిదారులు,బడా పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తూ సామాన్య,మధ్య తరగతి ప్రజలపై మోయలేని పన్నుల బారాలు వేస్తూ,సామాన్య ప్రజలు జీవనం సాగించలేని స్థితిని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిలో బీజేపీని ఓడించి రాజ్యాంగం,సెక్యులరిజం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందని అన్నారు.నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహాంగీర్ గెలుపు కోసం వామపక్ష,ప్రజాతంత్ర లౌకిక వాదులు కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోతరబోయిన సత్యనారాయణ,యండి ఖలీల్,బత్తిని బిక్షం,రేష్మ,సోమక్క, పాల్గొన్నారు.

# పేదల సమస్యలు తీరాలంటే ఎండీ జాహంగిర్ ను గెలిపించాలి

- సిపిఎం పార్టీ జిలా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి



యాదాద్రి భువనగిరి/ మే 2 వుదయం ప్రతినిధి : పేదల సమస్యలు తీరాలంటే ఎండీ జాహంగిర్ ను గెలిపించాలి అని సిపిఎం పార్టీ జిలా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు. మోత్కూర్ మండలంలోని, అనాజిపురం, బుజిలాపురం, దాచారం, పొడిచేడు,గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ముప్పైఐదు సంవత్సరాలు గా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, సాగునీరు, త్రాగునీరు, మూసి ప్రక్షాలన కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్ర చేసి, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం పై పూర్తి అవగాహన కలిగిన, ప్రజల నాయకుడు అని, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ, ప్రజా పోరాటాలే దిన చర్యగా, నిరంతరం ప్రజలలో ఉంటూ, ప్రజల కష్టాలు తెలసిన నాయకుడుగా ప్రజలు అందరించి గెలిపిస్తే, సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మతంపేర, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని, ప్రజలు ఇప్పటి కైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను, అంతం చెయ్యాలని లేని పక్షంలో, భారత రాజ్యంగాన్ని మార్చి, దాని స్థానంలో, మనువాదాన్ని తీయిసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండీ జాహంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, ప్రజలు ఓట్లు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కందుకూరి నర్సయ్య, మాంద్ర చంద్రయ్య, వెంకన్న, పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు...



కుత్బుల్లాపూర్, మే 2,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 26వ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ శ్రీనివాస అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో 26వ డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వరా స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ వేడుకలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, యువ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు,భక్తులు,మహిళలు మరియు స్థానిక డివిజన్ల ఆయా కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

- బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య



యాదాద్రి భువనగిరి / మే 02(వుదయం ప్రతినిధి) :బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం అని బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ బూతులలో మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య జిల్లా సీనియర్ నాయకులు గుజ్జ సోమ నరసయ్య కొనతంనాగార్జునరెడ్డి దొంతి నరసింహారెడ్డి గౌరు శ్రీనివాస్ పట్టణ నాయకులు సజ్జనం మనోహర్ జక్కమోహన్ రెడ్డి ముత్తినేని తిరుమలేష్ టంగుటూరివెంకన్న మరాటి అంజయ్య విజయ బీసుమధు . మామిడాల యాకేష్ నిలిగొండ మత్స్యగిరి గౌడుగు చంద్రమౌళి ఎడ్ల రాము గంజి రాములు బత్తుల యాదగిరి చాడ మంజుల యేష బోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటు స్థాయి రజకుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం



యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : జిల్లా కేంద్రంలోనీ దీప్తి హెూటల్ లో బుదవారం జరిగే భువనగిరి పార్లమెంట్ స్థాయి రజకుల ఆత్మీయ సన్నాహక సమావేశ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేమ్మని సుబ్రహ్మణ్యం కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు దీప్తి హెూటల్ లో భువనగిరి పార్లమెంట్ స్థాయి రజకుల సన్నాక ఆత్మీయ సమ్మేళనానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల్లోని అన్ని గ్రామాల్లోని రజకులు మరియు రజక యువుకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# క్యామా మల్లేష్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల నాయకులు



యాదాద్రి భువనగిరి/ మే 2 వుదయం ప్రతినిధి:–మోత్కూర్ మండలంలోని సదర్శాపురం పాటి మట్ల గ్రామంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్ మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు జంగా శ్రీను మండల ప్రధాన కార్యదర్శి గిరిగాని శీను మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షులు కొండ సొమ్మలు గ్రామ శాఖ అధ్యక్షులు దొండ నరసయ్య మాజీ సర్పంచ వద్రే కవిత శ్రీనివాస్ నాయకులు గజ్జి మల్లేష్ డబ్బేటి శైలజ పానుగుల్ల విష్ణుమూర్తి మల్లం అనిత కట్ట ఇంద్ర జ్యోతి మెట్టు జానమ్మ యాదిరెడ్డి పరేపాటి భిక్షం వెంకన్న పాటిమట్ల మాజీ సర్పంచ్ దొండెబోయిన మల్లేష్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు దశరత బూడిద నరసయ్య బండ సంజీవరెడ్డి దశరత గోవర్ధన్ కోటిలింగం తదితరులు పాల్గొన్నారు

# మానుకోట గడ్డ పై గులాబీ జెండా ఎగరడం ఖాయం

-కొత్తగూడ గంగారం మండలాలకు సాగునీరు అందించెందుకు కృషి చేస్తా
- మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత








కొత్తగూడ మే 02(వుదయం ప్రతినిధి ): ఏజెన్సీ మండలాలైనా కొత్తగూడా గంగారం మండలాలకూ రెండు పంటలకు గాను పాకాల నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని మహబూబాబాద్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత అన్నారు. గురువారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల కొత్తగూడ గంగారం బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత, మాజీ స్త్రీ,శిషు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్, నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కష్టాలు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ వి మోసపూరిత మాటలు తప్ప అభివృద్ధి శూన్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకుంటున్నారని అన్నారు.పోడు భూములకూ పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని పట్టాలు ఇచ్చి రైతుబంధు ఇచ్చిన చరిత్ర తెలంగాణ రథసారథి గౌరవ చంద్రశేఖర రావు దేనని అలాంటి పట్టాలను బోగస్ పట్టాలని ప్రచారం చేస్తూ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు నడుస్తున్న ఇప్పటికి రైతుబంధు ఇవ్వకుండా మభ్యపెడుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. అదేవిధంగా ఏజెన్సీ మండలాలైన కొత్తగూడ, గంగారం మండలాలలో గత 60 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో గిరిజనేతరులు పోడుభూమి వ్యవసాయం జీవనాన్ని కొనసాగిస్తున్నారనీ కానీ గిరిజనేతరులకు పట్టాలు లేవని, కచ్చితంగా గిరిజనేతరుల పట్టాల కోసం కొట్లాడి తీసుకొస్తానని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నామని తెలిపారు. కొత్తగూడ గంగారం మండలాలకు రెండు సాగునీరు అందించేందుకు బి ఆర్ఎస్ హయాంలోనే పక్క ప్రణాళికలు చేశామని తప్పకుండా అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి సాగు నీరు అందించేదుకు కృషి చేసే బాధ్యత నాదనీ అన్నారు. తెలంగాణ వచ్చాక మన నీళ్లు మనకు వచ్చాయనీ మన కొలువులు మనకు వచ్చాయని ప్రతి పేదింటి బిడ్డ కల నెరవేర్చామని అన్నారు.మళ్లీ మన తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే మన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే బి ఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సభాముఖంగా టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ మాజీ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి,మండల పార్టీ అధ్యక్షులు కొమ్మానబోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్, మండల నాయకులు భూపతి తిరుపతి, మాజీ సర్పంచ్ వీరన్న, ఎంపీటీసీ సంతోషి రాణి, గుంజేడు మాజీ సర్పంచ్ అజ్మీర రజిత రమేష్ నాయక్ పశులా గట్టయ్య, జగ్గారావు గంగారాం మండల పార్టీ అధ్యక్షులు ఈర్ప సూరయ్య, బి ఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు మాజీ సర్పంచ్లు. ఎంపీటీసీ లు కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సినిమా



## రజనీ బయోపిక్ రానుందా?




సినిమాల్లో తమ అభిమాన హీరోలు చేసే యాక్షన్ హంగామాను చూస్తూ మురిసిపోతుంటారు ప్రేక్షకులు. మరి అలాంటి ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకున్న హీరో జీవితమే తెరపై వస్తే సినీప్రియులకి పండగే కదా. బాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలతో దర్శకనిర్మాతగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సాజిద్ నడియాడ్‌వాలా. ఇప్పుడాయన తమిళ అగ్రకథానాయకుడు రజనీకాంత్ బయోపిక్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. "సాజిద్ కేవలం రజనీకాంత్ నటనకు మాత్రమే కాదు. ఆయన వ్యక్తిత్వానికి కూడా వీరాభిమాని అనే విషయం కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆయన జీవితాన్ని తెరపై చూపించాలని నిర్ణయించుకున్నారు సాజిద్. బస్ కండక్టర్ నుంచి సూపర్ స్టార్ వరకు ఎదగడానికి రజనీకాంత్ ఎదుర్కొన్న సవాళ్లను ఒక సినిమాగా తీర్చిదిద్దాలనుకుంటున్నారు. కొన్ని రోజులుగా ఈ ప్రాజెక్టు కోసం ఆయన కుటుంబంతో చర్చలు జరుపుతున్నారు" అని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ పనులు కూడా ప్రారంభమైనట్లు సమాచారం.

## హరిహర వీరమల్లు వచ్చేశాడు!

### పవన్ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చిన మేకర్స్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం హరిహరవీరమల్లు. ఈ మూవీ నుంచి ఎట్టకేలకు టీజర్ విడుదలైంది. క్రిష్ దర్శకత్వంలో వస్తున్న మూవీపై అభిమానుల్లో భారీగా అంచనాలున్నాయి. చాలారోజుల నుంచి ఫ్యాన్స్ మూవీ అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. తాజాగా మేకర్ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ టీజర్‌ను వదిలింది. ఈ టీజర్ అభిమానులను ఆకట్టుకుంటున్నది. 'మనల్ని ఇంత హింసించి మన కష్టాన్ని దోచుకుంటున్నారు. ప్రతి వాన్ని వాడిపైవాడు దోచుకుంటాడు. మనల్ని దొర దోచుకుంటే.. దొరను గోల్కొండ నవాబు దోచుకుంటాడు. ఆ నవాబును ఢిల్లీలో ఉండే మొఘల్ చక్రవర్తి. మనపై ఉన్న ఈ దొంగల్ని దోచుకోవడానికి భగవంతుడి ఒకడిని ఖచ్చితంగా పంపిస్తాడు' అంటూ మొదలయ్యే ఈ టీజర్ అభిమానులను ఆకట్టుకుంటున్నది. ఈ మూవీలో పవన్ కల్యాణ్ పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌లో కటించనున్నట్లు టీజర్‌ను చూస్తేనే అర్థమవుతుంది. ఈ చిత్రం రెండు భాగాలుగా రానుండగా.. తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. పేదలు దోపిడీకి గురవుతూ, ధనవంతులు మరింత అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో.. న్యాయం కోసం యుద్ధం చేసే ఒంటరి యోధుడుగా పవన్ కల్యాణ్ కనిపించబోతున్నారు. 17వ శతాబ్దంలో పేదల పక్షాన పోరాడిన ఒక యోధుడి పాత్రలో పవన్ కనిపించున్నారు. ఈ మూవీలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నది. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.





## విడుదలకి సిద్ధం అవుతున్న అల్లరోడు!


అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కుతున్న మూవీ 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ చిత్రానికి మల్లి అంకం దర్శకుడు. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించారు. కొన్నాళ్లుగా సీరియస్ సబ్జెక్టుల దారిలో వెళ్లిన అల్లరి నరేశ్..మళ్లీ తన మార్క్ కామెడీ ఎంటర్‌టైన్?మెంట్?తో 'ఆ ఒక్కటి అడక్కు' చిత్రం చేశారు. కమెడియన్ నుంచి హీరోగా మారిన సుహాస్ వరుస విజయాలతో ఫుల్ ఫామ్?లో ఉన్నారు. మే 3వ తేదీనే ఆ ఒక్కటి అడక్కు చిత్రం థియేటర్లలో విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద అల్లరినరేశ్ తన స్టైల్ లో కామెడీ తో ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నారు.. ఈ చిత్రం సెన్సార్ కూడా పూర్తయింది. ఈ సినిమా యూ/ఏ సర్టిఫికెట్ నుఅందుకున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 2 గంటల 14 నిమిషాల నిడివితో ఆ ఒక్కటి అడక్కు సినిమా రిలీజ్ కానుందని తెలిపారు. చాలా గ్యాప్ తరువాత అల్లరి నరేష్ తన కామెడీ ట్రాక్ లోకి వచ్చాడు. ఈ మధ్యకాలంలో సీరియస్ పాత్రలు చేస్తూ కనిపించిన నరేష్.. మళ్లీ ఈ సినిమాతో కామెడీ పంథాను ట్రై చేస్తున్నాడు. ముప్పై ఏళ్ళు దాటినా కూడా పెళ్లి కానీ యువకుడు పడే బాధలను ఈ చిత్రంలో చూపించారు. ఈ సినిమా ప్రతి ఒక్క కుర్రాడికి నచ్చుతుందని మేకర్స్ తెలిపారు. ఇక సెన్సార్ తో పాటు బుకింగ్స్ కూడా ఓపెన్ అయ్యాయి. చాలా గ్యాప్ తరువాత నరేష్కామెడీ సినిమాతో వస్తుండడంతో బుకింగ్స్ మంచిగానే జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆ ఒక్కటి అడక్కు మూవీలో అల్లరినరేశ్ సరసన ఫారియా అబ్దుల్లా హీరోయిన్?గా నటించారు. వెన్నెల కిశోర్, జామీ లేవర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ, హరితేజ కీరోల్స్ చేశారు. మల్లీ అంకం ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.



## వార్ వన్ సైడే..

### ఆరేండ్ల తర్వాత సోలోగా వస్తున్న ఎన్టీఆర్!

2024లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులే కాకుండా ప్రేక్షకులు సైతం ఎదురుచూస్తున్న చిత్రం దేవర. ఎన్టీఆర్ కొరటాల శివ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండగా.. ఈ చిత్రంలో శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా వస్తున్న విషయం తెలిసిందే. మొదటి పార్ట్ దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మూవీ నుంచి సర్‌ప్రైజ్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్ బర్త్ డే (మే 20) కానుకగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ లాంచ్ అవ్వనున్నట్లు టాక్. కాగా దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. మరోవైపు ఈ సినిమాతో తారక్ సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్నట్లు తెలుస్తుంది. దసరా కానుకగా ఈ మూవీ వస్తుండగా.. దేవరకు పోటీగా చుట్టుపక్కల ఏ మూవీ లేకపోవడం విశేషం. ఇంతకుముందు నాగచైతన్య తండేల్ సినిమా కూడా దసరా బాక్సాఫీస్ బరిలో దిగుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ మళ్లీ రేసు నుంచి తప్పుకున్నారు. అయితే ఆరేళ్ల తర్వాత తారక్ సోలోగా బాక్సాఫీస్ బరిలోకి దిగుతుండడంతో దేవరకు భారీగా కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. తారక్ చివరిగా అరవింద సమేత సినిమాతో సోలోగా బాక్సాఫీస్ ముందుకు వచ్చాడు. 2018లో త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత 2019 నుంచి 21 వరకు ఎన్టీఆర్ సినిమాలే రిలీజ్ కాలేదు. ఇక తర్వాత 2022లో రామ్ చరణ్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాడు. మళ్లీ 2023లో ఏ సినిమా రిలీజ్ కాలేదు. ఇప్పుడు 2024లో అంటే దాదాపు ఆరేళ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా వసున్నాడు.



## అభినయం ఉన్నా అదృష్టం లేని అను!

చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్ లో కొన్ని లు చేసిన తర్వాత కనిపించకుండా పోయారు. అందం అభినయం ఉన్నా కూడా అవకాశాలు లేక కనిపించకుండా పోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లో చేరిపోయారు అను ఇమ్మాన్యుయేల్. చాలా మంది హీరోయిన్స్ టాలీవుడ్ లో కొన్ని లు చేసిన తర్వాత కనిపించకుండా పోయారు. అందం అభినయం ఉన్నా కూడా అవకాశాలు లేక కనిపించకుండా పోయారు. ఇప్పుడు ఆ లిస్ట్ లో చేరిపోయారు అను ఇమ్మాన్యుయేల్. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన మజ్ను తో పరిచయం అయ్యింది అను. తొలి తోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే తన నటనతో .. అందంతో ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా లు చేస్తూ వచ్చింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అజ్ఞాత వాసి లోనూ నటించింది. కానీ ఆ ఫ్లాప్ అవ్వడంతో ఈ చిన్నదానికి అంతగా గుర్తింపు రాలేదు. ఆ తర్వాత కొన్ని ల్లో మెరిసింది. తెలుగులో సైరైన హిట్స్ పడకపోవడంతో తమిళ్ ఇండస్ట్రీకి చెక్కేసింది. అక్కడ శివకార్తికేయన్ తో చేసింది ఆ కూడా అంతగా ఆకట్టుకోలేకాదు. చివరిగా కార్తీ హీరోగా నటించిన జపాన్ లో కనిపించింది. జపాన్ కూడా ఈ అమ్మడిని నిరాశపరిచింది. దాంతో అనూకు అవకాశాలు తగ్గాయి. ఇప్పుడు అస్సలు లేకుండా పోయాయి. దాంతో సోషల్ మీడియాతో అందరి దృష్టిని ఆకర్షించే పనిలో పడింది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ ఆకట్టుకుంటుంది అను.

# భువనగిరలో క్రాస్ ఓటింగ్ టెన్షన్



**నల్గొండ :** తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు రక్తి కడుతున్నాయి. ఇటీవల ఓ బహిరంగ సభలో టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఓ ఆరోపణ చేశారు. రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లలో కనీసం నాలుగు చోట్ల బీఆర్ఎస్, బీజేపీతో కుమ్మక్కయ్యింది. ఆ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు బీఆర్ఎస్ తెరవెనుక సహకారం అందిస్తోంది. దీనికోసం తమ పార్టీ నుంచి డమ్మీ అభ్యర్థులను బరిలోకి దింపింది అన్నది ఆ సంచలన ఆరోపణ. కానీ, బీఆర్ఎస్ వైపు నుంచి ఈ ఆరోపణలను తిప్పికొట్టే ప్రయత్నం పెద్దగా ఏదీ జరగలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇలా చేసిన ఆరోపణల్లోని నాలుగు లోక్ సభా నియోజకవర్గాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని భువనగిరి పార్లమెంటు స్థానం ఒకటి.భువనగిరి ఎంపీ సీటు విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అభ్యర్థి ఎంపిక నుంచి మొదలు.. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం దాకా బీఆర్ఎస్ లో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నియోజకవర్గంలో ఇప్పటికే రోడ్ షో కూడా జరిపి ప్రచారం చేసినా, కేడర్ లో జోష్ నింపడంలో కేసీఆర్ పర్యటన పెద్దగా ఉపయోగపడలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సీటు నుంచి టికెట్ ఆశించిన తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలక్రిష్ణారెడ్డికి టికెట్ ఇచ్చి ఉంటే, 2014 విజయం సాధించిన సీటును తిరిగి దక్కించుకునేందుకు అవకాశం ఉండేదని, కనీసం గట్టి పోటీ ఇవ్వగలిగేదన్న విశ్లేషణలు ఉన్నాయి. కానీ, ఎంపీ సీటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇబ్రహీంపట్నం మినహా మిగిలిన ఆరు సెగ్మెంట్లకు ఏమాత్రం పరిచయం లేదని క్యామ మల్లేష్ యాదవ్ కు టికెట్ ఇవ్వడంతో ముందే ఓటమిని అంగీకరించిందా అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో, ఓటర్లను కలుసుకోవడంలో, పర్యటనల్లో వెనకబడి ఉన్నారు. ఆయనకు సహకరిస్తున్న నియోజకవర్గ నాయకత్వం కూడా పెద్దగా లేదు. దీంతో ఎక్కడా బీఆర్ఎస్ ప్రచార హవా కనిపించడం లేదు.ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక జనగామలోనే పార్టీ ఎమ్మెల్యేగా ఉండగా, ఆలేరు, భువనగిరి, ఇబ్రహీంపట్నం, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ ఆరు చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల మెజారిటీనే ఏకంగా 2.73 లక్షలు కావడం గమనార్హం. 18 లక్షల దాకా ఓట్లున్న భువనగిరి ఎంపీ సీటును దక్కించుకోవాలంటే పోలైన ఓట్లలో కనీసం 6 లక్షల మార్కు చేరుకోవాలన్న అంచనాలు ఉన్నాయి. భువనగిరి ఎంపీ సీటును దక్కించుకున్న బీఆర్ఎస్ కు 4.48 లక్షలు ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైన ఆ పార్టీకి 5.27 లక్షలు వచ్చాయి. ఈ సారి కనీసం 6లక్షల పైచిలుకు ఓట్లు వస్తే గెలిచే అవకాశాలు తక్కువ. ఇప్పటికే పోటీ బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ మధ్య జరుగుతుందని బాగా ప్రచారం అయిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఒక విధంగా ఆత్మరక్షణలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం, ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం వంటి కాంగ్రెస్ కు పాజిటివ్ అంశాలు. కేంద్రంలో తిరిగి బీజేపీ అధికారంలోకి వస్తుందని, మోడీ మూడో సారి ప్రధాని అవుతారని మోడీ చరిష్మాపై ఆధారపడుతున్న బీజేపీ అంచనాల్లేకుండా బరిలోకి దిగినా ప్రచారంలో ఊపుమీదుంది. బీజేపీ అభ్యర్థి 2014లో ఎంపీగా గెలిచి ఉండడం, 2019 లో స్వల్ప ఓట్ల తేడాతోనే ఓడిపోయి ఉండడం, ఎంపీ నియోజకవర్గంలో పరిచయాలు బాగా కలిగి ఉండడం బీజేపీకి పాజిటివ్ అంశాలుగా ఉన్నాయి. కానీ, బీఆర్ఎస్ కు అనుకూలమైన వాతావరణమే లేదన్న అభిప్రాయం బలంగా ఉంది.ఈ ఎన్నికల్లో భువనగిరిలో వెనుకబడిపోయినట్లు కనిపిస్తున్న బీఆర్ఎస్ ఓట్లు బీజేపీ అభ్యర్థికి క్రాస్ అవుతాయన్న ప్రచారం రెండు మూడు రోజులుగా ఊపందుకుంది. బీజేపీ అభ్యర్థి గతంలో బీఆర్ఎస్ కు చెందిన వాడు కావడం, ఇదే నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచి ఉండడం, ఆయన సామాజిక వర్గం గౌడ్లకు అత్యధిక ఓట్లు ఉండడం, బీఆర్ఎస్ అభ్యర్థికి నియోజకవర్గంలో పెద్దగా ఎక్స్ పోజర్ లేకపోవడం, కాంగ్రెస్ ను నిలవరించడానికి బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ ప్రచారం జరుగుతోంది. బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కు ఉన్న బీఆర్ఎస్ లో ఉన్న వ్యక్తిగత పరిచయాలతో ఆయన అన్ని పార్టీల్లోని తమ సామాజిక వర్గానికి చెందిన వారిని, మాజీ పార్టీలోని సంబంధాలను ఇప్పటికీ కొనసాగిస్తుండడంతో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ లోని ఒక వర్గం పార్టీతో నిమిత్తం లేకుండా బూర నర్సయ్య గౌడ్ సహకరిస్తుందన్న ప్రచారం నేపథ్యంలో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి క్రాస్ అవుతాయన్న అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

# జోరుగా మైకుల హోరు... పతాకస్థాయికి చేరిన ప్రచారం




**వరంగల్ :** 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. అన్ని పార్టీలు ప్రచారంలో ఆరాటం, ఆర్భాటం , పోరాటం ప్రదర్శిస్తున్నాయి. ప్రచారానికి తమ స్టార్ క్యాంపెయినర్లను బరిలోకి దింపుతున్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ.....ఇతర రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉన్న నేతలను ప్రచారాలకు దింపుతున్నాయి. ఇక బీఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు సైతం జిల్లాలో పర్యటిస్తూ.... పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్పంచుకుంటు న్నారు. ఇప్పటికే వరంగల్ జిల్లాలో కేటీఆర్ పర్యటన పూర్తి చేయగా..... పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అంతకుముందు వరంగల్ లోక్ సభ నియోజ కవర్గ ముఖ్య నేతలతో మాజీ మంత్రి హరీష్ రావు సమావేశం అయ్యారుహనుమకొండలోని కెప్టెన్ లక్ష్మీ కాంతరావు నివాసంలో బస చేయనున్నారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారం రోజుల వ్యవధిలోనే వరంగల్ పార్లమెంటరీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ రెండో బహిరంగ సభ నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు ఒకే లోక్ సభ నియోజకవర్గ పరిధిలో రెండు బహిరంగ సభలు జరగలేదు. అయితే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారట. అందులో భాగంగానే ఈనెల 30వ తేదీన రేగొండ మండల కేంద్రంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందుకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.మరోవైపు వరంగల్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను గెలిపించాలని కోరుతూ..... మే 3న హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరు కానున్నారు. ఇప్పటికే ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారు కాగా...... అందుకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర బీజేపీ నేతలు పర్యవేక్షిస్తున్నారు. నరేంద్ర మోదీతో పాటు జాతీయస్థాయి నేతలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొంటారని సమాచారం. వరంగల్ సెగ్మెంట్ పై బీజేపీఆశలు పెట్టుకుంది. ఆరూరి రమేష్ నామినేషన్ కు ఉత్తర్ ప్రదేశ్ సీఎం పుష్కర్ సింగ్ హాజరయ్యారు. ఇక నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఫైనల్ గా ఎంత మంది అభ్యర్థులు బరిలో నిలుస్తారు? ఒక్కో సెగ్మెంట్ కు ఎంత మంది ఫైనల్‌గా పోటీ పడుతున్నారు అనేది రేపటితో క్లారిటీ రానుంది. మొత్తానికి సరిగ్గా 10 రోజుల పాటు ఎన్నికల ప్రచారం రాష్ట్రంలో జోరుగా సాగనుంది.

# మెదక్ జిల్లాల్లో స్వతంత్రుల దెబ్బ




**మెదక్ :** మెదక్, జహీరాబాద్ నియోజక వర్గాల్లో పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థులను తమ వైపు తిప్పుకునేందుకు మూడు ప్రధాన పార్టీలు గాలం వేస్తున్నాయి.స్వతంత్ర అభ్యర్థులు , చిన్న పార్టీల నుండి ఎక్కువ మంది బరిలో ఉంటే వారు తమ విజయావకాశాలను దెబ్బ తీస్తారని, వారిని ఎలాగైనా తమ పార్టీ లో చేర్చుకోవాలని మెదక్, జహీరాబాద్ నియోజకవర్గలా పరిధిలో మూడు ప్రధాన పార్టీలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయి.రెండు లోక్ సభ నియోజక వర్గాలలో, మూడు ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ ఉండటంతో, స్వతంత్ర అభ్యర్థులను తమ పార్టీ లో చేర్చుకుంటే తమ అభ్యర్థుల విజయ అవకాశాలు పెరుగుతాయని ఆయా పార్టీలు భావిస్తున్నాయి.ఇప్పటికే మెదక్ నియోజక వర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన పృథ్వీరాజ్ అనే వ్యక్తి, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, సంగారెడ్డి కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.మెదక్ లోక్ సభ నియోజకవర్గానికి, మొత్తం 54 నామినేషన్లు రాగా, అందులో ఒక్కటి తిరస్కరించారు. ఒకరు కాంగ్రెస్ పార్టీ లో చేరటంతో, అతను సోమవారం నామినేషన్ ఉప సంహరించుకోనున్నారు. ఎన్నికల బరిలో 52 మంది ఉండటంతో వారంతా పోటీలో ఉంటే, నాలుగు ఈవీఎం లు ఉపయోగించాల్సి వస్తుంది. నాలుగు ఈవీఎంలు ఉపయోగించడం కూడా, తమ తమ అభ్యర్థుల విజయావకాశాలను దెబ్బతీస్తాయని, మూడు ప్రధాన పార్టీలు కూడా భావిస్తున్నాయి.ఆయా పార్టీల నాయకులూ తరచుగా ఫోన్ చేయటం, సంప్రదింపుల కోసం ఇంటికి తరచుగా వస్తుండటంతో, నామినేషన్ ఉప సంహరించుకోవడం ఇష్టం లేని స్వతంత్ర అభ్యర్థులు ఫోన్ స్విచ్ అఫ్ చేసుకునే వారికీ అందుబాటులో లేకుండా వెళ్లారని సమాచారం.జహీరాబాద్ నియోజకవర్గానికి కూడా 40 మంది నామినేషన్లు వేయగా, అందులో ఎన్నికల అధికారులు 14 నామినేషన్లు తిరస్కరించడంతో, ప్రధాన పార్టీల పని ఒకింత సులువు అయ్యిందని చెప్పొచ్చు. ఇక్కడ కూడా, ఇంకా 26 మంది బరిలో ఉండటంతో, మూడు ప్రధాన పార్టీలో కూడా స్వతంత్ర పార్టీ అభ్యర్థులను ఎలాగైనా తమ పార్టీలో చేర్చుకోవాలని తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేసాయి. 26 మంది అభ్యర్థులు ఉంటె, రెండు ఈవీఎంలు ఉపయోగించాలిసిన పరిస్థితి వస్తుందని, అది తమ విజయావకాశాలను ప్రభావితం చేస్తున్నదని మూడు ప్రధాన పార్టీలు అంటున్నాయి.స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువమంది బరిలో ఉంటె, వారికీ కేటాయించిన గుర్తులు తమ గుర్తులను పోలి ఉంటే కూడా తమ తమ అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేస్తాయని ఆయా పార్టీ నాయకులూ భావిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, నామినేటెడ్ పోస్టు ఇస్తామని స్వతంత్రులను తమ పార్టీలోకి వెల్కమ్ చెబుతుంటే, తమ పార్టీలో పదవులు ఇస్తామని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు స్వతంత్ర అభ్యర్థులను ఆకర్శించే ప్రయత్నం చేస్తున్నాయి.

## చేవెళ్లలో సినీ సాహితికి గ్లాసు...



**హైదరాబాద్ :** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. భానుడు భగ భగ మండుతున్నప్పటికీ, అభ్యర్థులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఊరూ వాడా తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్ లోనూ పలువురు సినీ తారలు ఎన్నికల బరిలో నిలిచారు. అసెంబ్లీతో పాటు పార్లమెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్, నటసింహం నందమూరి బాలకృష్ణ, నటి రోజా ఎన్నికల సంగ్రామంలోకి దిగారు. ఈ ముగ్గురు అసెంబ్లీ అభ్యర్థులుగా పోటీకి దిగారు. ఇక తెలంగాణలోనూ ఓ సినీ నటి లోక్ సభ ఎన్నికల బరిలో నిలిచింది. ఆమె మరెరో కాదు నటి సాహితీ దాసరి.

'మా ఊరి పొలిమెర', 'పొలిమెర 2' సినిమాల్లో కీలక పాత్ర పోషించింది సాహితీ దాసరి. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది. ఆమె నామినేషన్ ను ఎన్నికల అధికారులు యాక్సెప్ట్ చేశారు. 29 ఏండ్ల సాహితీకి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. ఈ విషయాన్ని సాహితి సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. తనకు ఈసీ గాజు గ్లాస్ కేటాయించినట్లు వెల్లడించింది. అందరూ తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసింది. అయితే, గాజు గ్లాస్ సింబల్ ను చూసి చాలా మంది కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఆమె జనసేన నుంచి బరిలోకి దిగుతున్నారా? అని అపోహపడుతున్నారు. అయితే, తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగానే బరిలోకి దిగినట్లు తెలిపింది సాహితీ. ఈ గాజు గ్లాస్ గుర్తు ఆమెకు కలిసి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జనసేన కార్యకర్తలు కూడా తనకు ఓటు వేసే ఛాన్స్ ఉందంటున్నారు.చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నారు. బీజేపీ నుంచి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పోటీలో ఉండగా, కాంగ్రెస్ నుంచి రంజిత్ రెడ్డి బరిలోకి దిగారు. బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పోటీకి దిగారు. వీరితో సాహితీ దాసరి పోటీ పడటం విశేషం. అత్యంత బలమైన అభ్యర్థుల మధ్య ఆమెకు ఎన్ని ఓట్లు పడే అవకాశం ఉంది? అనేది ఆసక్తికరంగా మారిందితొలుత షార్ట్ ఫిలిమ్స్ తో మంచి గుర్తింపు తెచ్చుకున్నది సాహితీ దాసరి. అనంతరం ప్రదీప్ 'పెళ్లి చూపులు' షోతో బాగా క్రేజ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నెమ్మదిగా సినిమా పరిశ్రమలోకి అడుగు పెట్టింది. 'మా ఊరి పొలిమేర', 'పొలిమేర 2', 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్', 'సర్కారు నౌకరి', 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' సినిమాల్లో నటించింది. ప్రస్తుతం 'కంచు కనకమాలక్ష్మి' సహా పలు సినిమాల్లో నటిస్తోంది.

## సెల్‌ఫోన్‌లు చోరీ చేసి.. సుడాన్‌లో అమ్మకాలు



**హైదరాబాద్ :** బిజీగా ఉన్న ప్రాంతాన్ని చూసుకుంటారు. అంతకుముందే అక్కడ రెక్కి నిర్వహిస్తారు. ఎవరైనా అమాయకంగా కనిపిస్తే చాలు.. వెంటనే అతని వద్దకు వెళ్తారు. "అన్నా ఈ దారి ఎటు వెళుతుంది అని అడుగుతారు.. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పేలోగానే సమయం ఎంతవుతోందనే ప్రశ్న ను సంధిస్తారు. చేతికి ఉన్న వాచి చూసి సమయం చెప్పేలోగానే.. జేబులో ఉన్న సెల్ ఫోన్ చోరీ చేసి పరారవుతారు. పోలీసులకు ఫిర్యాదు చేసేంత సమయం లోనే చోరీ చేసిన ఫోన్ ను నామరూపాలు లేకుండా చేస్తారు. ఇలా చోరీ చేసిన ఫోన్లన్నింటినీ ఇతర దేశాలకు సరఫరా చేస్తారు. చదువుతుంటే భయం కలుగుతున్నది కదూ.. ఈ కేసు దర్యాప్తు చేసిన పోలీసులకు కూడా సేమ్ అదే ఫీలింగ్ కలిగింది.మన దేశంలో వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా హైదరాబాదులో సెల్ ఫోన్లు చోరీ చేసి, ఇతర దేశాలకు తరలించే ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుంచి 1.75 కోట్ల విలువైన 703 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.. ఈ నిందితుల్లో కొందరు సూడాన్ దేశానికి చెందినవారు. వీరు మరికొందరితో కలిసి ఒక ముఠాగా మారారు. నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకొని.. ఈ దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా సభ్యులు రాత్రి సమయంలో రోడ్లపై వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకొని సెల్ ఫోన్లను చోరీ చేస్తున్నారు. "ఈ టైంలో బస్సు వస్తుందా? ఈ దారి ఎక్కడికి వెళ్తుంది? టైం ఎంత అవుతున్నది? కొంచెం ఈ అడ్రస్ చెప్తారా? ఫలానా ప్రాంతానికి వెళ్లాలంటే ఈ దారి మీదుగా సాధ్యమవుతుందా" అనే ప్రశ్నలు వేస్తూ.. వారితో మాటలు కలుపుతూ..సెల్ ఫోన్లు చోరీ చేస్తున్నారు. అయితే సుడాన్ ముఠా చేతిలో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు మొత్తం పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నగర పరిధిలో పలు పోలీస్ స్టేషన్లలో ఇలాంటి కేసులు ఇటీవల పెరిగిన నేపథ్యంలో.. పోలీసులు దీనిని సవాల్ గా తీసుకున్నారు. చోరీ అవుతున్న సెల్ ఫోన్ల ప్యాట్రన్ ను పోలీసులు జాగ్రత్తగా పరిశీలించారు. దీని వెనుక పెద్ద ముఠా ఉందని గుర్తించారు. దీంతో రాత్రి సమయంలో.. పోలీసులు నిఘా పెట్టారు. అలా 12మంది హైదరాబాద్ వాసులు, ఐదుగురు సూడాన్ దేశానికి చెందిన వారని పోలీసులు అరెస్టు చేశారు.వాస్తవానికి నిందితులు ఒక ముఠాగా ఏర్పడి సెల్ ఫోన్లను చోరీ చేస్తున్నారు. సముద్ర మార్గం ద్వారా సూడాన్ దేశానికి తరలిస్తున్నారు. మరికొన్ని ఫోన్లను జగదీష్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. దెబ్బతిన్న ఫోన్ లను డిస్మాంటిల్ చేస్తున్నారు. అయితే ఈ ఫోన్లను విక్రయించేందుకు హైదరాబాదు జగదీష్ మార్కెట్లో ఓ వ్యక్తి ఏకంగా ఒక కౌంటరే ఏర్పాటు చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు తాము చోరీ చేసిన ఫోన్లను ఈ మార్కెట్ కు తీసుకొస్తున్నారు. ఇక్కడ ఆ ఫోన్లో డేటా మొత్తం తొలగించి.. వాటిని సుడాన్ దేశం తరలిస్తున్నారు. విమాన మార్గంలో తనిఖీలు ఎక్కువ కాబట్టి.. సముద్ర మార్గంలో ఆ దేశానికి పంపిస్తున్నారు. కాగా, పోలీసులు నిందితులను అరెస్టు చేసి 1.75 కోట్ల విలువైన 703 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు హైదరాబాదులో మాత్రమేనా? దేశంలో మరో ప్రాంతంలో ఏమైనా చోరీలు చేశారా? అనే కోణాలలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.